THE LARGEST CIRCULATED MORNING DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

Estd 1924 102078 సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. Regd. No. H. 92

గోలకొండ పత్రిక చందాలు

సంవత్సరానికి	రూ. 17.00
అర సంవత్సరానికి	10.00
మూడు నెలలకు	7.00
విడిగా	[illegible]
ఆదివారం సంచిక	15 పైసలు

మూడు నెలలకు కట్టినవి మరల పంపబడును.

కంపోజు: 19 సంచిక: 100 హైదరాబాదు బుధవారం 20-4-1966 4 పేజీలు 7 పైసలు

వివాహములకొఱకు
ప్యూర్ సిల్క్ & చేనేత చీరెలు
ఆర్. ఆర్. గోపాల్
పత్తర్‌గట్టి, ఫోన్: 41854,
హైదరాబాద్

పంజాబ్, యు.పి. ఢిల్లీప్రాంతానికి క్రొత్త గోధుమ మండలం

లోకసభలో శ్రీసుబ్రహ్మణ్యం ప్రకటన

లోటుప్రాంతాలకు ఇక్కడి గోధుమను ఆహార కార్పొరేషన్ సరఫరా చేయగలదని వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19

గోధుమ, పప్పులసరుకు సరఫరాకుగాను పంజాబ్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ చుట్టుపక్కల ప్రాంతాలను కలిపి ఒక మండలముగా రూపొందించాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది.

గోధుమ విభాగంలో పరిమితమైన మార్పును సూచిస్తూ నేడు లోకసభలో ఆహార వ్యవసాయమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ప్రకటించారు.

ఈ క్రొత్త గోధుమ మండలములో ఆహారకార్పొరేషన్ గోధుమను, పప్పులను కొని లోటుప్రాంతాలకు సరఫరా చేయగలదని మంత్రి చెప్పారు.

కేంద్రప్రభుత్వం కేంద్రం వద్దులోనే రాష్ట్ర ఏజన్సీలద్వారా లేక ఆహార కార్పొరేషన్ ద్వారా గోధుమనంతాన్ని ఇట్టి పరుగాగా రూ. 54, రూ 58, రూ 62 ధరలలో కొనుగోలు చేయగలదు. గతసంవత్సరానికి కంటే ఈవేడ్వింపు ఒక్కంటికి రూ. 97 పెంచగలదని ఆహారమంత్రి వివరించారు.

ఇక పంజాబులో మొక్కజొన్నధర తక్కువగా వున్నందున అక్కడ మొక్కజొన్నలపైన సరఫరా ఆంక్షలను తొలగించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు

నేడు లోకసభలో ఆహార-వ్యవసాయ మంత్రిత్వశాఖ పద్దులపై చర్చ ప్రారంభం కాలోచేయుముందు శ్రీ సుబ్రహ్మణ్యం పై ప్రకటనచేశారు.

ఆహారపద్దులపై చర్చ

ఆహార-వ్యవసాయ మంత్రిత్వశాఖ పద్దులపై స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ ఎ. కె. దేవ్ చర్చను ప్రారంభిస్తూ ప్రభుత్వ ధాన్యసేకరణ వ్యవసాయవిధానాలను నిశితంగా విమర్శించారు గుత్తాధిపత్యానికి తాము వ్యతిరేకులంకాబట్టి ఆహార కార్పొరేషన్ నిర్బంధ ధాన్యసేకరణ పద్ధతికి స్వస్తి చెప్పాలని కోరారు.

తెనీ విధానాన్ని విమర్శిస్తూ ఈపద్ధతి వల్లనే ఇన్పర్ లో విషమ పరిణామాలు ఏర్పడ్డాయని ఆయన ఆరోపించారు

ప్రొ. హుమాయున్ కబీర్ (కాం), ఆహార విభాగాల్లో తొందరపాటుతనికి రాదని హెచ్చరించారు.

మూతన గోధుమ మండలము వ్యవస్థీకరణను ఆయన ఆహ్వానించారు. తత్పశ్చాత్ మరికొందరు సభ్యులు మాట్లాడారు

డిప్యూటీ మంత్రి ప్రకటన

కేంద్ర ఆహారవ్యవసాయ డిప్యూటీ మంత్రి శ్రీ అన్నా సాహెబ్ షిండే మధ్యలో కలుగజేసుకుంటూ ప్రస్తుత పరిస్థితుల్లో దక్కారపైనుండి కంట్రోలును తొలగించడము సాధ్యంకాదని ప్రకటించారు

ప్రభుత్వం కంట్రోలును తొలగించాలనే ప్రయత్నిస్తున్నదని, కాని తెరకు ఉన్నత్తి పెరిగిన తత్పశ్చాత్ పరిస్థితులు పోత్సాహకరంగా వున్నప్పుడు తప్పకుండా కంట్రోలును తొలగించగలమని శ్రీ షిండే చెప్పారు.

రోడ్డు రవాణా, విద్యుచ్ఛక్తి కార్మికులకు వేతన సంఘాలు

నియమించడం జరిగినట్లు లోకసభలో కార్మిక మంత్రి శ్రీ జగజీవన్‌రాం ప్రకటన

కొత్తఢిల్లీ, ఏప్రిల్ 19

రోడ్డు రవాణాలో పనిచేసే కార్మికులకూ, విద్యుచ్ఛక్తి కార్మికులకూ వేతన నిర్ణయ సంఘాలను ఏర్పరచుటకు ప్రభుత్వం నిశ్చయించినదని కార్మికశాఖ మంత్రి శ్రీ జగజీవన్‌రాం లోకసభలో ప్రకటించారు.

వ్యవస్థకు కట్టుబడని పరిశ్రమలలో పనిచేసే కార్మికుల హక్కుల రక్షణకు కూడా ప్రభుత్వం ప్రత్యేక చట్టాన్ని చేయ తలపెట్టినదని అన్నారు.

ఇప్పటివరకూ ప్రెసిడెంట్ ఫండు సౌకర్యం అనుభవిస్తున్నవారికి పెన్షన్ స్కీమును కూడా ప్రవేశపెట్టాలని ప్రభుత్వం యోచిస్తున్నదని కార్మిక మంత్రి చెప్పారు

యజమానులు ప్రొవిడెంట్ ఫండుకు తమ వంతు వాటాను చెల్లించకపోగా, కార్మికులు చెల్లించిన దానిని కూడా ప్రొవిడెంట్ ఫండు కమిషనర్‌కు పంపకపోవటం తమకు విచారాన్ని కలిగిస్తున్నదన్నారు. ఇలా వసూలు కావలసిన ఇట్టి విధులు నాలుగుకోట్ల రూపాయలవరకూ ఉన్నాయనీ, దానివల్ల కార్మికులకు నష్టమనీ మంత్రి చెప్పారు.

యజమానులు ప్రొవిడెంట్ ఫండును కమిషనరుకు జమకట్టకపోయినా, ప్రొవిడెంట్ ఫండు రిజర్వు నిధినుండి కార్మికులకు రావలసిన సొమ్మును చెల్లించాలని నిశ్చయించబడిందన్నారు.

....

భారతనగర మహిళా మండలి ఎన్నికలు

హైదరాబాదు, ఏప్రిల్ 19

ఇటీవల భారత నగరము (డబీర్‌పురా)లో "భారతనగర మహిళా మండలి" ఎన్నికలు జరిగినవి ఈ క్రింది పేర్కొనబడిన సభ్యురాండ్రు ఆయా పదవులకు ఏకగ్రీవముగా ఎన్నుకోబడినారు:

అధ్యక్ష, ఉపాధ్యక్షులు: పోతపట్టి జయప్రద, ఆకులవరమ్మ. కార్యదర్శిని ఎంచారు కళావతిదేవి, సహాయ కార్యదర్శి వి. సుశీల, కోశాధికారిణి బార్గుల రాజమణి, కార్యవర్గ సభ్యురాండ్రు దోరబాల శకుంతల, గుళ్ళపల్లి శారదాంబ, దామరశెట్టి, పద్మావతి, వి. అంజాలు వి. శకుంతల, వి. కనకవల్లి, తాయారమ్మ. బండ పరోజని, కుమారి రామకొండ రాజలక్ష్మి బాయి మరి ఐదుగురు సలహాసంఘ సభ్యులు.

స్థానికసంస్థల డైరెక్టర్ల కార్యాలయాలు

ఏర్పాటుచేయాలని కేంద్ర ఆరోగ్యమంత్రి సూచన

ఉదయపూర్, ఏప్రిల్ 19

స్థానిక స్వపరిపాలనా వ్యవహారాల కేంద్రమండలి 11 వ సమావేశాన్ని రాజస్థాన్ గవర్నరు డాక్టర్ సంపూర్ణానంద్ నేడిచట ప్రారంభించారు. వివిధరాష్ట్రాల స్థానిక స్వపరిపాలనాశాఖల మంత్రులుఅందరూ ఈ సమావేశానికి విచ్చేశారు. రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వ ఆరోగ్యశాఖమంత్రి డా॥ సుశీలా నయ్యార్ ప్రతినిధులకు స్వాగతము చెప్పి రాష్ట్రగవర్నరును సమావేశాన్ని ప్రారంభించవలసిందిగా కోరారు. కేంద్రమంత్రి తమ స్వాగతోపన్యాసంలో స్థానిక స్వపరిపాలనా సంస్థల ప్రాముఖ్యాన్నిగురించి వివరించారు. ఆమె తమ ప్రసంగంలో స్థానిక సంస్థలు గురుతరమైన కార్యభారాన్ని మరింత కట్టుదిట్టముగా నిర్వహించడములో మార్గదర్శకంగా ఉండి తగిన సహాయం అందజేయ్యడానికి మరొకసంస్థ స్థానిక స్వపరిపాలనా వ్యవహారాల కేంద్రమండలి సిఫార్సులను సమగ్రముగా పరిశీలించి అమలులో పెట్టేందుకు తీవ్రకృషి చెయ్యడానికి గాను పట్టణ ప్రాంతాల స్థానిక సంస్థల డైరెక్టర్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని వివిధ రాష్ట్రప్రభుత్వాలు వీటిని సత్వరమే ఏర్పాటు చేసే విషయము పరిశీలన జరపాలని కోరారు.

బ్రిటిష్ పార్లమెంటరీ లేబర్ పార్టీ నాయకత్వం

తిరిగి హెరాల్డువిల్సన్ ఏకగ్రీవ ఎన్నిక

లండన్, ఏప్రిల్ 19

బ్రిటిష్ పార్లమెంటులోని లేబర్ పార్టీ సభ్యులు నిన్న సమావేశమై పార్లమెంటరీ లేబర్ పార్టీ నాయకునిగా హెరాల్డు విల్సన్‌ను తిరిగి ఎన్నుకొన్నారు. మూడువందల మంది పార్టీసభ్యులు హాజరయినారు

స్పీడబ్‌లో సోషల్ డెమోక్రాట్లు అమెరికాలో డెమోక్రాటిక్ పార్టీ వలె బ్రిటన్‌లో లేబర్ పార్టీ సాధారణముగా ప్రభుత్వపక్షంగా పరిగణనకు రావాలి అని విల్సన్ అభిప్రాయం వెల్లడించారు.

నిన్న బ్రిటిష్ కామన్స్‌సభ సమావేశమైంది. సభలో ప్రవేశించగానే విల్సన్‌కు అభినందనసూచకంగా కరతాళధ్వనులు చెలరేగాయి. కామన్స్ సభలో లేబర్ పార్టీకి 98స్థానాల మెజార్టీ లభించింది.

కైరోలుగుతున్న స్పీకర్ హర్బర్ట్ మరీ స్పీకరుగా 629 మంది కామన్స్‌సభ సభ్యులలో ఏకగ్రీవముగా ఎన్నికైనాడు. క్లీకింగ్ కూడా లేబర్ పార్టీవారే సంప్రదాయంప్రకారము స్పీకర్‌కు ఓటువాక్కులేదు.

రు. 570 వేలువిలువ చేసే బంగారం పట్టుబడి

మొత్తం అర్గురి అరెస్టు

బొంబాయి, ఏప్రిల్ 19

కారులో రహస్యంగా దాచబడిన భాగంనుండి రు. 570 వేల విలువచేసే బంగారాన్ని కస్టమ్సు అధికారులు పట్టుకున్నారు. ఈకారులోని ఇద్దరు వ్యక్తులు గూడా అరెస్టుచేయబడినారు 40 మైళ్ళు ఈ కారు వెంబడించి పట్టుకొనడం జరిగింది.

ఈసేమలో తత్పశ్చాత్ మరొకర్గురు అరెస్టుచేయబడినారు. మహబూర్ హాల్ప్ పాంతంలో కస్టమ్స్ అధికారులు ఒక ఇంటిపై దాడిచేసి తడంగబంగారము వ్యాపారం సందర్భంగా రు. 490 వేలను స్వాధీనంచేసుకున్నారు. కోటి రూపాయల విలువచేసే బంగారం వ్యాపారానికి సంబంధించిన పత్రాలుకూడా పట్టుకొనబడినవి, కొంత విదేశీమారక ద్రవ్యం పట్టుకొనబడింది,

రాజేంద్రనగర్‌లోని సమాజాభివృద్ధి జాతీయసంస్థలో క్షేత్రపరిశీలన పురస్కరణ తరగతులను 18వ తేదీన డాక్టర్ జి. జాకర్ ప్రారంభోత్సవం చేశారు. ఈకార్యక్రమానికి రాష్ట్ర సమాచార కార్మికశాఖ మంత్రి శ్రీ వి. వి. గురుమూర్తి అధ్యక్షత వహించారు.

బెదరించే చైనాతో సంప్రదింపులుండవు

పత్రికాప్రతినిధుల గోష్ఠిలో భారత ప్రధాని శ్రీమతి గాంధి స్పష్టీకరణ

హైదరాబాదు, ఏప్రిల్ 19

ఈమధ్య వార్తలలో జరిగిన సంప్రదింపులు సంతృప్తికరంగాఉన్నట్లు భారతప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి పత్రికాప్రతినిధులగోష్ఠిలో చెప్పారు.

ఈసంప్రదింపుల సమయంలో నాగాలాండ్ భారతదేశంనుండి విడిపోవాలని వాగ్దానాలు కోరారా అన్న ప్రశ్నకు సమాధానం చెబుతూ సంప్రదింపులు ఇంకా జరిగే అవకాశంవుండగా ఇట్టి ప్రశ్నలకు జవాబులెచ్చటం ఉచితము గాదని శ్రీమతి గాంధి చెప్పారు మొత్తము మీద సంప్రదింపులు సంతృప్తికరముగా ఉన్నాయని మాత్రం ప్రధాని చెప్పారు.

మరొక ప్రశ్నకు సమాధానము చెబుతూ మైశేల్ స్కాట్ మరొక నెల పాటు భారతదేశములో వుండటానికి అనుమతించామని అన్నారు.

ఇప్పటి పరిస్థితులు విచారించే కమిటికి మరొక న్యాయమూర్తి నిగానిని నియోగించి అడ్డిగానినవేయకులుగా నియమిస్తారా అన్న ప్రశ్నకు సమాధానము చెబుతూ న్యాయమూర్తులమీద విశ్వాసం లేకపోవటం విచారకరమని ప్రధాని అన్నారు. ఈ విషయముపై తమ అభిప్రాయాలు పార్లమెంటులో వివరిస్తారని అన్నారు.

చైనావిషయం ప్రస్తావనకు రాగా రెండురాజ్యాల మధ్య సంప్రదింపులు జరిగేట్లుచేసే ప్రయత్నమేదీ కొనసాగటము లేదన్నారు చౌదరిసే ధోరణిని అమలరిస్తున్న చైనా వాయకులతో సంప్రదింపులు జరిగే అవకాశం వుండడము కష్టమని ప్రధాని అన్నారు.

అత్యవసర పరిస్థితి దేశములో కొనసాగటము తమకు ఏమాత్రం యిష్టం లేదని ప్రధాని శ్రీమతిగాంధిచెప్పారు సమయినా అవసరమయిన చానికన్న యెక్కువకాలం పొడిగించనున్నారు.

అత్యవసర పరిస్థితిని తొలగించటం సాధ్యమవుతుందనే తాము భావిస్తున్నామన్నారు, అధికసంఖ్యలో డిటెన్యూలు విడుదలకావటాన్ని పత్రికా ప్రతినిధులదృష్టికి ప్రధాని తెచ్చారు

వియత్నాం సమస్యమీద భారత ప్రభుత్వ వైఖరి ప్రస్తావనకు రాగా, విదేశాంగశాఖ వార్తిక నివేదికకూ, తాము అమెరికాలో చేసిన ప్రకటనకూ భేదంలేదన్నారు. చైనా ఒప్పందానికి కట్టుబడివుండాలని తమ అభిమతమనీ, అమెరికావారి అభిప్రాయం కూడా ఇదేనని, వారూ చైనా ఒప్పందాన్ని అంగీకరించారని తాము అభిప్రాయపడుతున్నామనీ ప్రధాని చెప్పారు.

ప్రపంచ బ్యాంకు, అమెరికాల వత్తిడిమధ్య

లోకసభలో విమర్శలకు ప్రధాని శ్రీమతి గాంధీ సమాధానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19

అమెరికా ప్రపంచ బ్యాంకూ భారతదేశంమీదవత్తిడిచేస్తున్నాయన్న సూచనను భారత ప్రధాని నేడు లోకసభలో నిరాకరించారు.

విదేశీ పెట్టుబడిదారులలో కలపి, దేశీయ పెట్టుబడిదారులు ఎరువులకర్మాగారాన్ని ఏర్పాటు చేసే నిర్ణయాన్ని వటువుర సభ్యులు విమర్శిస్తుండగా, ప్రధాని కల్పించుకుని మాట్లాడారు. విదేశీ పెట్టుబడిదారులకు మెజారిటీ వాటాలుండరాదని సభ్యులు వాదించారు.

ప్రపంచ బ్యాంకు అధ్యక్షులు విదేశీ పెట్టుబడిదారులకు ఎరువుల కర్మాగారములో మెజారిటీ వాటాలుండాలని సూచించారన్న అంశంపై శ్రీభగవత్ ఝా ఆజాద్ సభవారి దృష్టికి తెచ్చి వివరణ కోరారు.

ప్రపంచబ్యాంకు వరతులకు భారతదేశాన్ని ఒప్పించుటకు ప్రయత్నము జరుగుతున్నదని తెరిపివార్తలను అమెరికా వర్తికలనుండి కొందరు సభ్యులు చదివి వినిపించారు.

ప్రధానికంటె ముందు సమాధానమిచ్చిన పెట్రోలియం రసాయనాల మంత్రి శ్రీ అలగేశన్ ప్రసంగిస్తూ, పైత్రేటు రంగములో ఏర్పరచే పరిశ్రమలో విదేశీయులకు మెజారిటీవాటాలుండాలని, ప్రభుత్వరంగములోని పరిశ్రమలో మాత్రం వారికి మైజారిటీ వాటాలుండాలని నిశ్చితనిర్ణయమనీ ఈ నిర్ణయంలో ఎట్టిమార్పులూ రాతేదని చెప్పారు.

... ...

బెంగాల్‌లో ప్రాథమిక ఉపాధ్యాయుల బైఠాయింపు సమ్మె

కలకత్తా, ఏప్రిల్ 19

దాదాపు వెయ్యిమంది ఉపాధ్యాయులు 2 వందలమంది ఉపాధ్యాయులతోసహా పశ్చిమబెంగాల్ గవర్నర్ అధికార నివాసగృహము ముందు నేటి సుధ్యాహ్నము బైఠాయింపు సమ్మె ప్రారంభించారు. వీరు పేతవాల హేచ్చింపుకొరకు 72 గంటలపాటు ఈ సమ్మె చేయబూనుకున్నారు. బెంగాల్ ప్రాథమికోపాధ్యాయుల సంఘం ఈసమ్మెను ఏర్పాటుచేసింది.

విదేశాలనుండి నాగాలాండ్‌కు లభించే ఆర్థిక సహాయం అంచనా

తన అమెరికా పర్యటనోద్దేశమని శ్రీ అశోక్ మెహతా స్పష్టీకరణ

న్యూయార్క్, ఏప్రిల్ 19

భారతదేశానికి అమెరికానుండి విదేశ ఆర్థిక సహాయం కోసం వాగ్దానాలు కాని, హామీలుకాని తన అమెరికా పర్యటనలో లభిస్తాయనే ఆశతో రాలేదని నేడిక్కడ ప్రణాళికా శాఖ మంత్రి శ్రీ అశోకమెహతా వెల్లడించారు.

తమదేశపు వాణిజ్యానికి ప్రణాళికకు ఆర్థికసహాయం ఎంతవరకు లభించగలదో అదే అంచనాన్ని అంచనా వేయడం తన పర్యటన ఉద్దేశమని శ్రీ మెహతా స్పష్టీకరించారు.

శ్రీ అశోక్ మెహతా ముగ్గురు సలహాదారులతో పాటు నేడు యిక్కడికి చేరారు. ఈ సలహాదారులు ఆర్థికశాఖ సమన్వయ కార్యదర్శి శ్రీ వి. గోవిందన్ నాయర్, ఆర్థికశాఖలో ప్రధాన ఆర్థిక సలహాదారు శ్రీ వి. కె. రామస్వామి. ప్రణాళికశాఖలో ఆర్థిక సలహాదారు డా. కె. యస్. కృష్ణస్వామి.

శ్రీ మెహతా రేపటినుండి ఇక్కడ ప్రపంచబ్యాంకు, అంతర్జాతీయ నిధి, అంతర్జాతీయాభివృద్ధి అమెరికా సంఘం అధికారులతో చర్చలు జరుపనున్నారు.

నేటి సాయంత్రం శ్రీ మెహతా ఇక్కడ భారత విశేషకులతో మాట్లాడుతూ నాలుగోప్రణాళికకు అవసరమయ్యే విదేశ సహాయం లభించే అవకాశాలను తాను అధికారులతో చర్చించగలనని అన్నారు.

ఏప్రిల్ 1నుండి ప్రారంభమైన నాలుగో ప్రణాళికకు లభించే విదేశ ఆర్థిక సహాయం అంచనాల ఆధారముగా ప్రణాళిక సాఫల్యంగా రూపొందించడం జరుగుతుందనిఆయన చెప్పారు.

నాలుగో ప్రణాళికను మొత్తంగా చర్చించడమే కాకుండా, ఈప్రణాళిక మొదటి, రెండు సంవత్సరాల అవసరాలను ప్రత్యేకించి చర్చించగలనని శ్రీ మెహతా వెల్లడించారు.

దేశంలో కంట్రోళ్ళను తొలగించి ఆర్థికవ్యవస్థను పునరుద్ధరించాలనే అమెరికా, ప్రపంచబ్యాంకు దేనినమూనవలను భారతదేశం అంగీకరించాలనే ప్రశ్నకు శ్రీ మెహతా సమాధానమిస్తూ తాను ప్రత్యేకించి సిద్ధాంతదృష్ట్యా కంట్రోళ్ళ విషయం చర్చించదలచుకోలేదని చెప్పారు.

భారతదేశం అభివృద్ధి చెందుతూ వున్న దేశం కనుక కంట్రోళ్ళ అవసరం కూడా వుందని, కొన్ని పరిశ్రమలలో కంట్రోలు లేకా మార్గంలేదని శ్రీ మెహతా స్పష్టీకరించారు.

రక్షణ వ్యయాన్ని తగ్గించాలనే మాతనకు అభిప్రాయమే భారతదేశము తన ప్రణాళిక క్రమగుణంగానే రక్షణ వ్యయం చేస్తున్నదని శ్రీ మెహతా చెప్పారు.

భారత-పాక్ పోరాటం సందర్భములో అమెరికా నిలిపివేసిన ఆర్థిక సహాయం తిరిగికొనసాగించే అంశాన్ని కూడా తాను ప్రధానంగా చర్చించగలనని శ్రీ మెహతా తెలియజేశారు

×—

జపానునుండి బియ్యం, రసాయన ఎరువులు

టోక్యో, ఏప్రిల్ 19

ఇరవై లక్షల డాలర్ల ఖరీదుచేసే బియ్యం, రసాయన ఎరువులను భారతదేశానికి అత్యవసర సహాయంగా ఇవ్వటానికి జపాను ప్రభుత్వం అంగీకరించినదని విదేశాంగ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఇర్వా, థాయిలాండులలో కొన్న బియ్యం పదివేల టన్నులు, ఎనిమిదివేల టన్నుల రసాయన ఎరువులను జపాను రెడ్ క్రాస్ సంస్థ భారత రెడ్ క్రాస్ సంస్థకు పంపుతుందని ఈ అధికార ప్రతినిధి చెప్పారు.

స్వామి వివేకానంద ఉన్నతపాఠశాల వార్షికోత్సవం

హైదరాబాదు, ఏప్రిల్ 19

విద్యామంత్రి శ్రీ ఎ. జగన్నాథరెడ్డి నేడు ఇక్కడ విద్యానగర్ లో స్వామి వివేకానంద విద్యాసంస్థవారి ఉన్నతపాఠశాల వార్షికోత్సవాలకు అధ్యక్షత వహించారు. పాఠశాల అభివృద్ధిపట్ల విద్యార్థుల సంఘం చూపుతున్న శ్రద్ధను ఆయన కొనియాడారు.

ఈసంస్థ నగరంలో తెలుగు కళాశాల స్థాపనకు చేస్తున్న కృషినికూడా వారు అభినందించారు. అనంతరం మంత్రి పాఠశాల వార్షికపత్రిక "వివేక దీపిక"ను ఆవిష్కరించారు.

విద్యాసంఘం కార్యదర్శి అలాకాండ వల్లి లక్ష్మీరంగనం పాఠశాల అభివృద్ధి నివేదికను సమర్పించారు.

శ్రీ వి. రంగాచార్యులు స్వాగతగీతాలు చదివారు ప్రధానోపాధ్యాయులు శ్రీ సూర్యనారాయణ వందన సమర్పణ చేశారు.

విజయవాడలో సాహిత్యగోష్ఠి

విజయవాడ, ఏప్రిల్ 19

వారం వారం విశాలాంధ్ర ప్రచురణాలయం మేడమీదజరిగే సాహిత్యగోష్ఠి కార్యక్రమంలో 16-4-66వ తేదీ శనివారం సాయంత్రం 6గంటలకు శ్రీ అడునుమిల్లి పూర్ణచంద్రరావుగారు తాము వ్రాసిన మూడు అముద్రిత కథలను,వదిహేను నేయాలను చదివి వినిపించారు. తరువాత జరిగిన విమర్శలో పలువురు సాహితీపరులు పాల్గొని నిర్మాణాత్మకమైన సూచనలు చేశారు.

విశాలాంధ్ర ప్రచురణాలయం సంపాదకులు శ్రీ నిడమర్తి ఉమారాజేశ్వరరావుగారు గోష్ఠి జరగడములో రచయితను పరిచయచేసి గోష్ఠి అంతంలో వందన సమర్పణ చేశారు.

కార్మిక స్థితిగతుల సర్వే

కేంద్రం ఆలోచనలో వున్నట్లు శ్రీ జగజీవనరాం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19

దేశంలో కార్మికస్థితిగతుల్నిగురించి వివరమైన సర్వే జరిపించేందుకు ప్రభుత్వం పూనుకొనే అవకాశాలున్నాయని శ్రేష్ఠ కార్మిక ఉపాధికల్పన శాఖ మంత్రి శ్రీ జగజీవనరాం నేడు లోకసభలో ప్రకటించారు. ఇటువంటి సర్వే 31 సంవత్సరాల క్రితం రాయల్ కమీషన్ జరిపి ఉంది.

ఈ విషయం బహుకాలంగా తన మనస్సులో ఉందని అయినా ఇంకా నిర్ణయరూపం ధరించలేదనికూడా శ్రీ జగజీవనరాం అన్నారు. రాయల్ కమీషన్ వద్దకు ఒకఅధ్యక్షకమీషన్‌ను ఏర్పాటుచేసి సర్వేజరిపించాలనికార్మిక శాఖ డిమాండ్లపై చర్చ సందర్భంగా కాంగ్రెసు సభ్యుడు డా॥ జి. ఎస్. మేల్కోటే కోరారు.

1965 ఆస్కార్ బహుమతులు

హాలీవుడ్, ఏప్రిల్ 19

అమెరికా పిక్చర్ సొసయిటీ వారు గతరాత్రి 1965 సంవత్సరపు ఉత్తమ నటీ నటులుగా జూలీ క్రిస్టీ, టిమోథీన్ లకు ఇంగారు ఆస్కారు బహుమతులను ప్రకటించారు

1965 సంవత్సరపు ఉత్తమ చిత్రముగా "ది సౌండ్ ఆఫ్ ది మ్యూజిక్" ఎన్నికచేయబడింది. "డెర్టర్ బాట్ జాలీ" చిత్రములో నటనకుగాను టిమోథీన్ "డార్లింగ్" చిత్రంలో నటనకుగాను క్రిస్టీ ఉత్తమ బహుమతులు లభించాయి.

ఉత్తమవిదేశీ చిత్రంగా జెకోస్లావేకియా చిత్రం "పాపు ఆఫ్ మెయిన్ స్ట్రీటు"కు ఆస్కార్ బహుమతి లభించింది.

జయంతీ షిప్పింగ్ కంపెనీ వ్యవహారాల దర్యాప్తు సంఘం

ప్రభుత్వం నియమించినట్లు లోకసభలో రవాణాశాఖ మంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19

జయంతీ షిప్పింగ్ కంపెనీ వ్యవహారాలపై దర్యాప్తు జరుపుటకు ప్రభుత్వం ఒక సంఘాన్ని నియమించింది. శ్రీ మత్తాంకర్, కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ప్రతినిధి ఒకరూ దర్యాప్తు సంఘములో ఉంటారు.

ఈ విషయాన్ని రవాణాశాఖ మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి లోకసభలో ప్రకటించారు.

పార్లమెంటులో ప్రస్తావనకువచ్చిన ఆరోపణలూ, ప్రభుత్వానికి లేఖల ద్వారా అందిన ఫిర్యాదులనూ, కంపెనీ వ్యవహారాలపై వాణిజ్యాభివృద్ధి సంఘం నుండి అందిన ఫిర్యాదులను దర్యాప్తు సంఘం పరిశీలిస్తుంది.

కంపెనీ ప్రారంభ దశనుండి మేనేజింగ్ ఏజంటు వ్యవహారాలూ కంపెనీ నిర్వహించబడుతున్న విధానాలనూ ఈ సంఘం దర్యాప్తు చేస్తుంది.

కంపెనీ ఆర్థికపరిస్థితి తెలుసుకొనుటకూ, కంపెనీకి అందుతున్న విదేశీ మారక ద్రవ్యం సక్రమంగా జమకట్టబడుతున్నదా లేదా అన్న అంశాలను సంఘం పరిశీలిస్తుంది.

వివాహాలకోసం
పులన్, రేయాన్ నూటింగులు, 100% టెరిలీన్
పురుషులకు కావలసినవన్నీ వివిధ నమూనాలలో
మావద్ద దొరుకును
ఆర్. పెంటోజి
పత్తర్‌గట్టి, పోస్టాఫీసు ఎదుట, హైదరాబాద్ 5 ఫోన్: 48769
(B.A.P)

రుచికరమైన వంటలకు టెలిఫోన్ బ్రాండ్

మిరిచి పౌడర్

పంచి మొదలాయల నుండి త్రయాయిన కర్రి తేగ్రక్రప్పాటి చెంధుజీ జస్టరాజ్ పా పేగం బజార్, హైదరాబాద్ kiron

15 వ సంయుక్త వారం

కల్పనాలోక్స్:

కౌజల్

(ఈస్టమన్ కలర్)

తా: మీనాకుమారి, రాజకుమార్, ధర్మేంద్ర, పద్మిని,

హెచ్ & మహమూద్

దర్శకత్వం: రామ్మహేశ్వరి

సంగీతం: రవి

లిబర్టీ ప్రకాష్

హైదరాబాద్ హైదరాబాద్

ఆటలు: 3-00 6-15, 9-30

నటరాజ్ - సికింద్రాబాద్

ఆటలు: 2-45, 6-15, 9-30

మరియు రీగల్ రీగల్

పురానాపూల్ లాహోర్

ధనలక్ష్మి పిక్చర్స్ ద్వారా రిలీజ్

4 వ సంయుక్త వారం

ప్రణయమైన పాటలు కన్నుల పండువైన దృశ్యాలు కడుపు బ్రిన నవ్వించే హాస్యంగల చిత్రం.

వినస్ పిక్చర్స్: (మద్రాసు)

సూరజ్

(టెక్నికలర్)

తా: వైజయంతిమాల, రాజేంద్ర కుమార్, ఆజిత్, ముంతాజ్, జాగిర్దార్, దేవిద్, ఆగ, జానీవాకర్.

దర్శకత్వం: టి. ప్రకాశరావు

సంగీతం: శంకర్ - జైకిషన్

జమ్ఖుడ్ మహల్

(ఏర్ కండిషన్డు) హైదరాబాద్

మినర్వా

సికింద్రాబాద్

ఆటలు 2-30, 6-00, 9-30

మిత్రులారా! ఆటవేళలలో అడ్వాన్సుగా టికెట్లు రిజర్వుచేసుకోండి

మరియు అశోక్ శ్రీవిజయ

నిజామాబాద్ హన్మకొండ

తదుపరిమార్పు:

రీగల్ - లాహోర్

అశోక్ దేశాయ్ అండ్ కంపెనీ, రిలీజ్

శాంభవ పరాభవ సంవత్సర చైత్ర కృష్ణ అమావాస్య రా 2-5 రేవతి వ 2-46 వర్జ్యంలేదు. వృషభాయన రవిః (శాలివాహనశకము: 30-1-1888) 2-4-1966 బుధవారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

20 ఏప్రిల్ 1966 బుధవారం

మిజోకొండల పరిస్థితి

—(o)—

అస్సాం రాష్ట్రములోని మిజోకొండల ప్రాంత మందలి పరిస్థితి యింకా మామూలు స్థాయికి రానట్లు యిప్పటికిని అసాధారణముగానే ఉన్నట్లు అక్కడి నుండి అందుచున్న వార్తలవలన తెలియుచున్నది. అస్సాంలోని మిజో కొండల ప్రాంతానికి చెందిన ఒక పార్లమెంటు సభ్యుడు, ఒక శాసన సభ్యుడు రెండురోజుల క్రిందట ఢిల్లీలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుచు వెల్లడించిన అభిప్రాయాల ప్రకారము గూడ మిజో కొండల ప్రాంతమందలి పరిస్థితి ప్రశాంతముగా లేనట్లు వ్యక్తమగుచున్నది. మిజో కొండల ప్రాంతములో పౌర పరిపాలనా యంత్రాంగము యింకను నిలద్రొక్కుకొనవలసి యున్నదని, అక్కడి పరిస్థితులు పూర్తిగా పౌర పరిపాలనా యంత్రాంగము అదుపులోనికి రాలేదని, అధికారము సైన్యము చేతిలోనే ఉన్నదని యీ కొండల ప్రాంతానికి చెందిన పెద్దలు మొన్న ఢిల్లీలో అభిప్రాయపడినారు. వీరి అభిప్రాయాలు, అక్కడి నుండి అందుచున్న వార్తలలోని సత్యాసత్యాలు యెట్లున్నప్పటికిని మిజో కొండల ప్రాంత మందలి పరిస్థితులు పూర్తిగా చక్కబడినవని చెప్పలేము. ప్రస్తుతానికి, పైకి ఉద్రిక్తత కనుపించకపోయినప్పటికిని, పరిస్థితి పూర్తిగా సైన్యము అదుపులో ఉన్నప్పటికిని, లోలోన కొంత అసంతృప్తి రగుల్కొని ఉండవచ్చును.

అందుచేత మిజో కొండల ప్రాంతమందలి ప్రజల సమస్యలను, అక్కడి పరిస్థితులను సాకల్యముగా పరిశీలించక తప్పదు. అసాంఘిక, విద్రోహశక్తులు హింసాకృత్యాలకు, దౌర్జన్యాలకు దిగినందువలన కొద్దిరోజుల క్రిందట మిజో కొండలయందు అరాజకత్వము ప్రబలినది. అక్కడి పౌర పరిపాలనా యంత్రాంగము స్తంభించిపోయినందున మన రక్షణ బలాలు రంగములో అడుగుపెట్టవలసి వచ్చినది; మిజో కొండల రాజధాని ఐజాల్ లోపలివరకు విజృంభించిన విద్రోహులను అణచి వేయడములో మన రక్షణ బలాలు ప్రశంసనీయముగా పనిచేసినవి; రక్షణ బలాలను రంగములోనికి దించినందుకు మనము విచారపడవలసిన పనిలేదు; దేశద్రోహులకి తలపడిన వారిని నిర్దాక్షిణ్యముగా అణచవలసినదే. అయితే మిజో కొండల ప్రాంతమందలి జాతీయశక్తులు గూడ కొంత అసంతృప్తిని ప్రకటించుచున్నవి. అందువలన అక్కడి రాజకీయ సమస్యలను, ఆర్థిక సమస్యలను కొంత సానుభూతితో గమనించవలసి యున్నది.

మిజో కొండల ప్రాంతాన్ని కేంద్ర పాలిత ప్రాంతముగా చేయవలెనని పటాస్కర్ నివేదికలోని ప్రతిపాదన. ఈ ప్రతిపాదనను యిటు మిజో ప్రజలు గాని, అటు అస్సాం ప్రభుత్వము గాని అంగీకరించడము లేదు. భారతదేశములోని అంతర్భాగముగా మిజో ప్రాంతానికి ప్రత్యేక రాష్ట్ర హోదా కావలెనని అక్కడి జాతీయ శక్తులు కోరుచున్నవి; మన దేశము నుండి విడిపోవలెనని విద్రోహులైన తీవ్రవాదుల కుట్ట. ఈ విద్రోహుల మీద నాగవిద్రోహుల ప్రభావము ఉన్నది మొన్నటి తిరుగుబాటులో అణచి వేయబడిన యీ విద్రోహులు వర్షాకాలము వచ్చిన తరువాత తిరిగి హింసాకృత్యాలను, దాడులను ప్రారంభించగలరని గూడ వార్తలు వెలువడుచున్నవి. అందుచేత ఒకవైపున మిజో కొండలలోని సమస్యలను రాజకీయ స్థాయిలో పరిష్కరించడానికి ప్రయత్నించుచునే మరొక వైపున మిజో విద్రోహులను అణచివేసి శాంతిభద్రతలను కాపాడడానికి గట్టిచర్యలు తీసుకొనక తప్పదు

ప్రసార సాధనాల సర్వే సంఘం నివేదికలు

చానాటి మిటిచే కేంద్రానికి సమర్పణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19

బ్రాడ్ కాస్టింగ్, సమాచార సాధనాలకు సంబంధించిన కేంద్ర కమిటీ తన నివేదికను భారత ప్రభుత్వానికి అందజేసింది.

ఈకమిటీ నివేదిక ఏకగ్రీవముగా సమర్పించబడింది. ఆకాశవాణి రేడియో నిర్వహణకు సంబంధించిన విస్తృతమైన సర్వేను వేరొకలోఉన్నట్లుతెలుస్తున్నది.

శ్రీ ఎ. కె చందా అధ్యక్షతన ఏర్పాటైన ఈకమిటీ ఇప్పటికి 8 నివేదికలు సమర్పించింది. అవి గ్రామీణ ప్రసారాలు, సరిహద్దులలో ప్రచారం, టెలివిజన్ వ్యవహారాలను గురించినవి

—

స్వయం సమృద్ధత సాధ్యమే

ప్రధాని శ్రీమతి ఇందిర అభిప్రాయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19

వ్యవసాయ పథకాలు కార్యక్రమాలూ పూర్తిగా సరిగా అమలు జరిపితే మొత్తముమీద ఆహార రంగములో స్వయము సమృద్ధిని సాధించగలమని శ్రీమతి ఇందిరాగాంధి నేడు విలేఖరుల గోష్ఠిలో అభిప్రాయము వెల్లడించారు

అన్ని రాష్ట్రాలలోనూ వ్యవసాయ పథకాలు పూర్తిగా అమలు జరిపితే ఏదో ఒక సంవత్సరము ప్రకృతి వైపరీత్య వల్లనో దెబ్బతి పోయి వయం సహాయము పొంచాల్సి ఉంటుందేమోగాని లేకుంటే స్వయము సమృద్ధత సాధించగలమని ఆమె వివరించారు.

....

షేకబ్దుల్లాపై విడుదల విషయంఆలోచించడ లేదు

జయప్రకాశ్ చెప్పే అంశాల్ని గురించి పరిశీలిస్తున్నామని శ్రీమతి ఇందిర

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19

షేకబ్దుల్లాను నిర్బంధము నుండి విడుదలచేసే విషయం దాని ధోరణిన అది ప్రభుత్వ పరిశీలనకు రాలేదని కాని శ్రీ జయప్రకాశ్ వంటివారు కొందరు షేకబ్దుల్లా విడుదలను కోరుతున్నారు కాబట్టి ప్రభుత్వము పరిశీలిస్తుందనీ నేడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి విలేఖరుల గోష్ఠిలో చెప్పారు.

ఇదుపై యెవరెట్టి అభిప్రాయాలు కలిగివున్నదీ ఆమె చెప్పలేదుగాని ఎట్టి నిర్ణయానికీ ప్రభుత్వం రాలేదని తెలిపారు

మరో ప్రశ్నకు ఆమె సమాధానమిస్తూ ముందటి యిప్పటికి షేకబ్దుల్లా అభిప్రాయాల్లో మార్పువచ్చినట్లు మాదనలు లేవన్నారు.

కాస్సేపాగి ఆమె షేకబ్దుల్లాను విడుదలచేసే విషయం తాము ఆలోచిస్తున్నామని కాదనీ శ్రీజయప్రకాశ్ వంటివారు చేయుచున్నమాటల్నిగురించి పరిశీలిస్తున్నామని తాను పేర్కొన్న దాని అర్థమని వివరించారు. యిది వ్యక్తిగత విషయం కాదనీ షేకబ్దుల్లా విడుదలసమస్య జాతీయ ప్రయోజనం దృష్ట్యా పరిశీలిస్తామనీ ఆమె చెప్పారు

మీరు ప్రధానియిన తరువాత షేకబ్దుల్లా మీరేదయినా ఉత్తరము వ్రాశారాఅని ఒక విలేఖరి ప్రశ్నించగా అలాంటిదేమీ జరుగలేదని ఆమె జవాబిచ్చారు.

ఐదో ఉక్కు కర్మాగారంపై నిర్ణయం మరో మూడు నెలలకు వాయిదా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19

ఐదో ఉక్కు కర్మాగారం ఎక్కడ స్థాపించాలన్నది ప్రభుత్వం ఇంకా నిర్ణయము తీసుకోలేదని నేడు విలేఖరుల గోష్ఠిలో శ్రీమతి ఇందిరాగాంధి వెల్లడించారు.

బొగ్గు ప్రదేశాలకు ఉక్కు అవసరాలను గురించిన లక్ష్యాలు నిర్ధారించబడిన తర్వాత మరో మూడు నెలల లోగా తుదివిషయమై నిర్ణయం గైకొనబడుతుందని ఆమె తెలియజేశారు.

కెయిరోలో జరిగిన రాజ్యాల సమావేశాన్ని గురించి ఆమె సెప్టెంబరులో జరిగే ఆ సమావేశానికి హాజరుకావడాన్ని గురించి చేసిన ప్రశ్నలకామె జవాబిస్తూ పత్రికల్లో తాను వార్తలు చూడడంతప్ప ఆ విషయం తనకేమీ తెలియదన్నారు-

నేటి ఉదయంఆమె పత్రికా గోష్ఠిని ప్రారంభించేముందు కొత్త పాలసీ వ్యవహారాల్ని గురించి ప్రశ్నలు వేయవలదని కోరింది. ముఖ్యంగా పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నప్పుడు ముందుగా పార్లమెంటులో ప్రకటించకుండా పత్రికల వారికి తెలిపితే పార్లమెంటులో దుయ్యబడుతానని ఆమె అన్నారు అందువల్ల కొత్త పాలసీల్ని గురించికాక వ్యవహారాలలో ప్రశ్నలడిగినా సాధ్యమైనంత వరకూ చెబుతానుఅని ఆమె చెప్పారు

--

"ఢిల్లీబంద్" సాగుతున్నా రాజధానిలో యథాస్థితి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19

కేంద్రపాలిత ప్రాంతంలో అక్షరం పన్ను హెచ్చింపుపట్ల నిరసనగా ఉద్దేశించబడిన ఢిల్లీబంద్ ఉద్యమం నేడు అమలుజరిగినప్పటికీ రాజధాని నగరములో రవాణా సౌకర్యాలన్నీ యథాతథంగా నడిచాయి.

నగరంలో ఈ ఢిల్లీబంద్ ఉద్యమం పల్లె పెద్దగా పాల్గొంటలేదని రూఢి అయినట్లుతోచుచున్నది.

ఉదయంనుండి ఢిల్లీ రవాణా సంస్థ బస్సులు మామూలుగా నడుస్తూనే ఉన్నాయి అనేక ప్రదేశాల్లో నేడు స్కూటర్లు రిక్షాలు, టాక్సీలు కూడా నడుస్తూనే ఉన్నాయి.

ఉదయమే తెరువబడిన దుకాణాలు పొద్దెక్కిన తర్వాత మూసివేశారు. పాఠశాలలు, కార్యాలయాలకు వచ్చేవారు వెళ్ళుతూనే ఉన్నారు.

రేడ్ సంస్థల సంయుక్త ఛేంబర్, కాంగ్రెసు, జనసంఘం, కమ్యూనిస్టు పార్టీలు. వాణిజ్య సంస్థలు కలిసి నేడు ఢిల్లీబంద్ ఉద్యమపు పిలుపునిచ్చాయి.

నగరంలో పాల పంపిణీ కూడా యథాప్రకారం సాగింది.

నగరమంతటా ఉక్కుటోపీల సాయుధ పోలీసు దళాలు నిలుపబడ్డాయి

--

ఆహార మండలాల రద్దును కోరలేదు

గుడివాడసభలో చెప్పిన దానిపై ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాదు, ఏప్రిల్ 19

ఆహార మండలాలు రద్దు కావాలని తాము కోరలేదని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి స్పష్టము చేశారు.

ఆహార మండలాల రద్దును కొన్ని రాష్ట్రాల వారు కోరుతున్నారనీ, అందుకు ఒప్పుకుందామా అని ఆలోచిస్తున్నామని మాత్రమే గుడివాడలో చెప్పానని ముఖ్యమంత్రి సమీక్షా విలేఖరులకు వివరించారు ఆంధ్ర ముఖ్యమంత్రి విద్యుత్ నిల్వ చేసుకుంటున్నాడ న్నఆవేదనతోనే గాని, మరొకనే ఉద్దేశంతోనే కాదు మామూలుగా అన్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు.

ఒకవేళ ఆహార మండలాలు రద్దు అయితే, తరువాత యితరరాష్ట్రాలకు విద్యుత్ సప్లయిచేసే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం వహించదన్నారు. ఎవరయినా మార్కెట్లో విద్యుత్ కొనే పిలుస్తున్నప్పుడు ఇట్టి బాధ్యత నిర్వహించ నవసరము లేదనిచెప్పారు.

రాష్ట్రావసరాలకు తగినంత విద్యుత్ని పంపటానికే ప్రభుత్వం కొని నిల్వచేసుకుంటుందన్నారు

--

మే నెలలో రాష్ట్ర గవర్నర్ కేరళ పర్యటన

హైదరాబాద్, ఏప్రిల్ 19

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ పట్టం తానుపిళ్ళై ఏడురోజుల కేరళ రాష్ట్ర పర్యటనకుయి వెళ్తున్నారు. ఆయన మే 23 త్రివేంద్రంచేరి మే 6 వరకూ అక్కడఉంటారు. అక్కడనుండి ఎర్నాకుళంవెళ్లి రెండు దినాలుండి మే 9వ తేదీన బెంగుళూరుమీదుగా హైదరాబాదు వస్తారు.

ఆస్ట్రియాలో ఏకపక్ష ప్రభుత్వం

వియన్నా, ఏప్రిల్ 19

చాన్సలర్ జోసెఫ్ క్లాస్ గతరాత్రి ఆస్ట్రియాలో తొలిసారిగా ఏకపక్ష ప్రభుత్వాన్ని యేర్పాటు చేశాడు. రెండో ప్రపంచ యుద్ధానంతరం ఆస్ట్రియాలో ఏకపక్ష ప్రభుత్వం ఏర్పాటు కావడం ఇదే ప్రథమం. క్లాస్ వామపక్షానికి చెందిన పీపుల్సిస్టుల పార్టీతో మిశ్రమ ప్రభుత్వానికి సోషలిస్టు నిరాకరించడముతో ఏకపక్షంగా పీపుల్సిస్టు పార్టీ ప్రభుత్వం ఏర్పాటయింది.

....

ఆహార పరిస్థితి సంతృప్తికరమైనది

లోకసభలో శ్రీ సుబ్రహ్మణ్యం వివరణ

న్యూఢిల్లీ ఏప్రిల్ 19

దేశములో మొత్తంమీద ఆహార పరిస్థితి ఇప్పుడు సంతృప్తికరముగానే ఉన్నట్లు నేడు లోకసభలో ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం తెలిపారు

ఇంకాఆదనముగా ఆహారధాన్యాలు పంపే చాలని ఫిన్లాండు బెంగాలు ముఖ్యమంత్రి నుండి ఆశక్తిగలవు రావడము లేదని కూడా ఆయన మరో ప్రశ్నకు జవాబుగా అన్నారు.

ఫిన్లాండ్ బెంగాల్‌కు మిగతా రాష్ట్రాలు చేటికి పంపిన సంత యెక్కువ మొత్తములో ధాన్యము పంపుతున్నట్లు ఆక్కడి ప్రజలకు అందే ధాన్యం మిగతా రాష్ట్రాలలోని వారికి అందడము లేదనీ ప్రభుత్వం ఒక ప్రకటన పశ్చిమబెంగాల్ సభికులకు ఇచ్చిన మాటఅమేవాఅని ఒకరు పశ్నించారు.

శ్రీ సుబ్రహ్మణ్యంజవాబిస్తూ కేంద్ర ప్రభుత్వం పశ్చిమబెంగాలుకు 160వేల టన్నుల గోధుమలసప్లయి చేస్తున్నదనీ ఏ రాష్ట్రానికీ ఇంత సప్లయి లేదనీ ఆక్షియ్యం విషయములో స్థానిక ఉత్పత్తికూడా లెక్కకు తీసుకుంటే తలసరి అందుబాటులోవున్న ధాన్యము కూడా మిగతా రాష్ట్రాల వారిన్న యెక్కువేనీ అన్నారు. ఇండ్లు, ప్రదర్శనలూ ఆహారసమస్యలను తీర్చడము కన్న మరింత కష్టాలు తెచ్చిపెట్టాయన్నారు.

--

వై. యం- సి. ఎ ఆధ్వర్యాన ఇంజనీరింగ్ కళాశాల

హైదరాబాదు, ఏప్రిల్ 19

జర్మనీ ఫెడరల్ రిపబ్లిక్ వై. యం. సి ఎ సహాయంతో భారత దేశములో వై. యం. సి ఎ మండలి ఒక ఇంజనీరింగ్ కళాశాలను స్థాపించగలదని తెలుస్తున్నది.

భారత వై. యం. సి. ఎ మండలి ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. జి ధర్మరాజ్ పత్రికావిలేఖరులతో ముచ్చటిస్తూ పైకళాశాల పాక్షికల్ ఇంజనీర్లను తయారుచేయగలదని చెప్పారు.

డిప్లొమా - పాక్షికులకు సమానపదవి తో బోధనవస్తాట్లు వుంటాయని ఈ కళాశాలలో 480 మంది విద్యార్థులకు స్థానం వుంటుందని ఆయన అన్నారు.

ఢిల్లీ సమీపాన ఫరీదాబాద్‌వద్ద స్థాపించబడే ఈ కళాశాల వచ్చే ఆర్థిక సంవత్సరంనుండి పనిచేస్తుంది. మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లలో బోధనా సౌకర్యాలు వుంటాయి.

జర్మనీ వై. యం. సి ఎ ఈ కళాశాల స్థాపనకు యంత్రాలు, సామగ్రి, ఉపాధ్యాయులు, నిపుణులరూపేణ మొత్తం రూ॥ 80 లక్షల సహాయము చేయగలదు. కాలేజీ నిర్మాణానికి పంజాబ్ ప్రభుత్వం 20 ఎకరాలభూమిని కేటాయించింది. కేంద్ర ప్రభుత్వము ఈ కాలేజీ ఏటా రూ॥ 25 లక్షల గ్రాంటు ఇవ్వగలదు.

కుర్దు తెగవారికి స్వయంపాలనాధికారం

ప్రసాదించడానికి నూతన ఇరాక్ అధ్యక్షుని సంసిద్ధత

టెయిరో, ఏప్రిల్ 19

కుర్దు తెగవారికి స్వయం పాలనాధికారము ప్రసాదింపదలిచినట్లు ఇరాక్ నూతనాధ్యక్షుడు అబ్దుల్ సలాంఆరిఫ్ ప్రకటించినట్లు మధ్యప్రాచ్య వార్తా సంస్థ వెల్లడించింది.

కుర్దు తెగవారి సమస్య చలుమాసాలుగా ఇరాక్ ప్రభుత్వానికి తలనొప్పిగా తయారయినసమస్య. ఉత్తర ఇరాక్‌లో కుర్దు తెగవారితో పోరాడుతూఇరాక్ సేనలు ఎన్నో యుద్ధరంగంలో ఉన్నట్లుగా నిలువబడ్డాయి

గత వారంలో చనిపోయినఇరాక్ అధ్యక్షుడు మార్షల్ సలాంఆరిఫ్ కుర్దు తెగవారికి స్వయంపాలనాధికారము ఇవ్వ నిరాకరించాడు.

శ్రీ జాన్సన్ మెహతా అమెరికా చేరిక

బుధవారం నుండి ఆర్థిక మంతనాలు

న్యూయార్క్, ఏప్రిల్ 19

భారత ప్రభుత్వ ప్లానింగ్ శాఖా మంత్రి శ్రీ జాన్సన్ మెహతా నిన్న ఇక్కడికి చేరారు. అమెరికా ప్రభుత్వంతో సమాలోచనల నిమిత్తము ఆయన నేడు వాషింగ్టన్ చేరారు శ్రీ మెహతా వాషింగ్టన్‌లో ప్రధానంగా సహాయం సాధించుటలోదానికి ప్రపంచబ్యాంకు అధికారులతో కూడా చర్చలు జరుపుతారు.

నిన్న న్యూయార్క్‌లో దిగిన తరువాత శ్రీ మెహతా ఎట్టి ప్రకటనా చేయలేదు

బుధవారంనాడు శ్రీ మెహతా తన సంప్రదింపులు ప్రారంభిస్తారు.

శ్రీ మెహతా అమెరికాలో 10 దినాలుంటారని తెలుస్తున్నది.

....

షేకబ్దుల్లాకు అనవసరపు పెద్దరికం

భారత నాయకులు ఇచ్చారని శ్రీ డోగ్రా విమర్శ

జమ్మూ ఏప్రిల్ 19

షేకబ్దుల్లాను విడుదల చేయాలని శ్రీ జయప్రకాశ్ నారాయణ కాంచిన ప్రకటనను జమ్మూ అనంతనాగ్ అధ్యక్షుడు శ్రీ ప్రేమనాథ్ డోగ్రా తీవ్రంగా విమర్శించారు.

పాకిస్తాన్ పైనాలు రెండుపక్కలా నిలిచి భారతదేశాన్ని అణచాలని కుట్రలు పన్నుతున్న తరుణములో షేకబ్దుల్లాను విడుదల చేయడం గొప్ప పొరబాటు కాగలదని శ్రీ డోగ్రా అన్నారు షేకబ్దుల్లాకు భారత నాయకులు అనవసర ప్రాధాన్యము ఇచ్చి అంతర్జాతీయ స్థాయికి తెచ్చివదిలారనీ కాంగ్రెసు నాయకుల ఇటువంటి పొరబాట్లవల్ల దేశం ఇప్పటికే ఫలితము అనుభవించిందనీ శ్రీ డోగ్రా పేర్కొన్నారు.

—

1967 లో విదేశాలకు అమెరికా సహాయం

ఆర్థిక సహాయానికి 247 కోటు, సైనిక సహాయానికి 81 కోట్ల డాలర్లు

వాషింగ్టన్, ఏప్రిల్ 19

ప్రభుత్వం విదేశాలకు ఇవ్వదలచిన ఆర్థిక, సైనిక సహాయ కార్యక్రమాన్ని సత్వరం ఆమోదించాలని అమెరికా విదేశాంగ మంత్రి డీన్ రస్క్ కాంగ్రెసు సభకు విజ్ఞప్తి చేశారు.

వీటి సత్వర ఆమోదం అభివృద్ధి చెందుతున్న దేశాల ఆహార, ఆరోగ్య, విద్యాది కార్యక్రమాలకు వినియోగపడుతుందని. రస్క్, సెనెట్ విదేశీ వ్యవహారాల సంఘ సమావేశంలో ప్రసంగిస్తూ చెప్పారు.

ఆసియాలలో, ముఖ్యంగా లావోస్, థాయిలాండ్ దేశాలలో ఆర్థికాభివృద్ధి సక్రమంగా సాగుతున్నదని వీరు చెప్పారు.

భారత, పాకిస్తాన్ దేశాలు వ్యవసాయం, తదితర రంగాలలో అవసరమైన చర్యలు తీసికొని, రెండుదేశాలూ శాంతియుత వాతావరణంలో మనుటకు సిద్ధపడితే అమెరికా వాటితో ఆర్థికాభివృద్ధికి అవసరమైన ఒడంబడికలను చేసికొగలదని రస్క్ చెప్పారు. అమెరికా సహాయంతో ఉభయదేశాలు ఇబ్బందులను అధిగమించగలవన్నారు.

అమెరికా సహాయానికి, స్వయం సహాయానికి జతచేస్తే కలిగే సత్ఫలితాలకు, దక్షిణ కొరియా ఉదాహరణనీ, అచ్చట పరిశ్రమలూ ఆర్థికాభివృద్ధి అగుచున్నదనీ రస్క్ చెప్పారు.

1967 వ సంవత్సరంలో విదేశీ ఆర్థిక సహాయానికిగాను మొత్తం 2,469 మిలియన్ డాలర్లు, సైనిక సహాయానికి 917 మిలియన్ డాలర్లు కావాలని అధ్యక్షులు జాన్సన్ కోరారు.

ఇవి బహుస్వల్ప అంచనాలని విదేశాంగ మంత్రి చెప్పారు.

తామే ఆర్థిక సహాయం చేయకపోయినట్లయిన గత 20 సంవత్సరాలలో ఎన్నో రాజ్యాలలో విప్లవాలు వచ్చేవన్నారు.

1967లో వియత్నాంకు 55 కోట్ల డాలర్లు ఇస్తామన్నారు.

అభివృద్ధి చెందిన దేశాల ఆదాయాభివృద్ధి, సుస్థిరత, అమెరికా జాతీయ శ్రేయస్సుకూ, భద్రతకూ అవసరమని రస్క్ వివరించారు ఇది అమెరికా, కాకాసియ, దీర్ఘకాలిక ప్రయోజనాలకు అవసరమన్నారు.

....

రొడీషియాపట్ల ఆఫ్రికా రాజ్యాల "ఔదార్యం"

న్యూయార్క్, ఏప్రిల్ 19

రొడీషియాపై తక్షణ ఆర్థికాంక్షల సమితి చర్యలు గైకొనాలన్న డిమాండ్లను 88 ఆఫ్రికన్ రాజ్యాలు లోనికి పుచ్చాయి. ఘానా ప్రతినిధి బిటిమ విధానాన్ని విమర్శిస్తూ రొడీషియాపై సమితి ఆంక్షల విధానాన్ని ఆక్షేపించా

లారీ తప్పిదై నిప్పంటుకొని 11 మంది మృతి

నువ్వాడ్, ఏప్రిల్, 19

నిన్న తెల్లవారుజామున అహ్మద్ నగర్ జిల్లానుండి నాసిక్‌కు ప్రయాణం చేస్తున్న ఒకలారీ ఒక్కసారి అనుగ్రామము వద్ద ప్రమాదానికి లోనుకాగా 11 మంది ఒక్కుకాలి మరణించారు. వారిలో ముగ్గురు పిల్లలు కూడా ఉన్నారు. మరో ఆరుగురికి తీవ్రముగా కాలుపులు జరిగాయి.

ఒక పెళ్ళి బృందము - మొత్తము 50 మందిని- ఎక్కించుకొని ఆ లారీ కాంచి అను గ్రామము దగ్గరకు రాగా అక్కడ రోడ్డుమీద ఒక రాయికి ఢీకొని తల క్రిందులైంది. అందులోని ప్రయాణికులు 50 మంది లారీకిందనే చిక్కుకున్నారు లారీలో ఉన్న ఒక డీసెలు పగిలి లారీలో ఉన్న గోనెసంచులు నిప్పంటుకున్నాయి. అక్కడే ఉన్న పెట్రోలు డబ్బాకూడా పగిలి నిప్పు అంటుకొని లారీలోంచి బ్రాణం చిందింది. లారీకింద చిక్కుబడిన వారిలో అయటడ గలిగినంత మంది బయట పడగా 10 మంది అక్కడే ఒక్కొకాలి మరణించారు మరో స్త్రీ ఆసుపత్రిలో మరణించింది-

లని తోరాడు.

భద్రతా సంఘం సమావేశం కావడానికి అనువైన సమయాన్ని సిఫారసు చేయడానికి ఒక ఉపసంఘాన్ని వేయడానికి ఆఫ్రికా రాజ్యాలు నిన్న తీర్మానించాయి. స్విస్ ప్రభుత్వపై ఇంకా చర్యలు తీసుకోడానికి భద్రతా సంఘానికి ఒక ముసాయిదా తీర్మానం ప్రతిపాదించాలని ఆఫ్రికా రాజ్యాలు నిర్ధారించుకున్నాయి.

ఘానా ప్రతినిధి మాట్లాడుతూ రొడీషియాకు దక్షిణాఫ్రికా ఉద్దతునిస్తున్నట్లు ఆరోపించాడు.

నిటీఐస్ డిపో చార్మినార్‌కు మార్పు

వచ్చేవారంనుండి

హైదరాబాదు, ఏప్రిల్ 19

గౌలిగూడాలో ఉన్న ఏప్పటి ఆర్. టి. సి. నిటీఐస్ డిపో ఈ నెల ఆఖరువారమునుండి పూర్తిగా జిల్లాలకు పోయే బస్సులకు మాత్రమే ఉపకరించే జిల్లాబస్సుల డిపోగామారుతుంది.

నిటీఐస్ డిపోను చార్మినార్ వద్దకు మారస్తారు నగరములోని ఆ పేట ప్రాంతాలలో బస్సు డిపోలు తెరిచి బస్సు సర్వీసును వికేంద్రీకరించే పథకములో ఇదొక భాగము.

మల్లేపల్లిలో కూడా ఒక బస్సు డిపోను ఏర్పాటుచేసే ఉద్దేశము ఆర్. టి. సి కి ఉన్నట్లు తెలుస్తున్నది. ....

వికారాబాదులో మహిళామండలి భవనం

డా॥ చెన్నారెడ్డి శంకుస్థాపన

వికారాబాద్, ఏప్రిల్ 19

వికారాబాద్‌లో గత శనివారము నాడు కమలా నెహ్రూ మహిళామండలి భవనానికి రాష్ట్రాభివృద్ధి మంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి శంకుస్థాపన జరిపారు హైదరాబాదుజిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ ఎం. భోజరెడ్డి అధ్యక్షత వహించారు. మండలి అధ్యక్షురాలు శ్రీమతి ఆర్. శారదాదేవి స్వాగతము చెప్పారు.

16వేల వ్యయముతో మహిళా మండలి భవనము నిర్మాణమవుతుంది. ఇందుకై జిల్లాపరిషత్తునుండి 10వేలు, పంచాయతీ సమితినుండి 6వేలు విరాళము లభించాయి.

శస్త్ర చికిత్స లేకుండా 24 గంటలలో విశ్రాంతి పొందగలరు

ఒక వేళ మీరు చిన్న తనములో కెడుగా తిరిగినను, లేక వయస్సు దాటిన కారణముగా, బలహీనతగాను మరియు అనేక విధములుగా సాధారణమైన మందులను తీసుకొనుట వలన రోగము వయము కాక విసుగు చెందిన యెడల ఈ దివ్యమైన ప్రఖ్యాతి గాంచిన

డా॥ రాయ్ (గవర్నమెంట్ రిజిస్టర్డు) సెక్స్ స్పెషలిస్టు

వారు వివిధములైన గుప్తరోగములను నయముచేసిన వారినికలిసికొని పోగొట్టుకొన్న శక్తిని, ఆరోగ్యమును, యౌవనమును, మరల 24 గంటలలో పొంది తమ జీవితమును, సుఖవంతము చేసుకొనుడు.

నరముల యొక్క బలహీనతకు సుందులవలనే కాక, విద్యుచ్ఛక్తి యంత్రముల వలన కూడ కాగుచేయబడును. దీని వలన అతిత్వరలో విశ్రాంతి పొందగలరు.

సంప్రదించు పద్ధతులు.... ఉ॥ 8 గం॥ నుండి 1 గం. సా॥ 4 గం॥ నుండి 9-30 గం॥

రాయ్ మెడికల్ హాల్

1వ అంతస్తు సెంట్ మేరీస్ రోడ్, మహావీర్ టాకీస్ సమీపమున

సికింద్రాబాద్.

నేటి రాత్రి నేటి రాత్రి

విక్రమ్ ప్రొడక్షన్స్:

(రాష్ట్రపతి అవార్డు పొందిన చిత్రం)

అమరశిల్పి జక్కన్న

(ఈస్టమన్ కలర్)

తా॥ ఎ. నాగేశ్వరరావు, బి. సరోజాదేవి, రేలంగి, గిరిజ, వాగయ్య,

నిర్మాత, దర్శకుడు: బి ఎస్. రంగా

సంగీతం: ఎస్. రాజేశ్వరరావు

విజయ్ సంతోష్

రోజు 3 ఆటలు 2-30, 6-00, 9-30

-నవయుగ

13వ సంయుక్త వారం

సంగీతం: ఘంటసాల

తా: ఎన్. టి. రామారావు, బి. సరోజాదేవి, పద్మశ్రీ వాగయ్య, రేలంగి, రమణారెడ్డి, పద్మనాభం, ముక్కామల, గీతాంజలి, శారద, ఇ. వి. సరోజ, నిర్మల.

ప్రభాత్ హైదరాబాద్ రాజేశ్వర్ సికింద్రాబాద్

రోజు 3ఆటలు: 1-45, 5-30, 9-15

రాజరాజేశ్వరి వరంగల్ రమేశ్ నిజామాబాద్

రాజ్యం పాత్ర

రేమంతల

నిర్మాత శ్రీధర

కత్వా సూర్యనారాయణ

ఉస్మాన్ గంజ్ - హైదరాబాదు

ఫోన్ నెంబరు 42232

హైదరాబాదు, ఏప్రిల్ 19

మిపకాయలు	380	340
ఉల్లిగడ్డ	42	31
చింతపండు	120	170
నువ్వులు	193	225
కుసుమలు	94	00
అముదాలు	1 8	123
వేరుశనగపప్పు	133	153
దనియాలు	245	265
ఉల్లిపాయలు	105	100
పసుపుగోల	120	125
పసుపుకాడి	105	115
ఉలవలు	65	67
వెల్లుల్లి	42	10
తయిదలు	67	68
కందులు తెల	83	86
కందులు ఎ	78	80
పెసర్లు	94	285
మినుములు	92	93
శనగలు	1.3	1 4
పత్తిగింజలు	72	75
మిరప పప్పు	1.2	168
ఇసర పప్పు	125	128
కందిపప్పు తెల	112	115
కందిపప్పు చిన	100	105
శనగపప్పు	100	105
ఐప్పి గోధుమలు	125	145
శనగపిండి ..	125	140
ఎర్రగడ్డ ..	110	120

పాణ్యం సిమెంట్స్ & మినరల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు మరియు ఫ్యాక్టరీ

సిమెంట్ నగర్ P.O.

వయా, బుగ్గానిపల్లి, ఆర్. ఎస్.

కర్నూల్ జిల్లా

స్టాకిస్టులద్వారా ప్రజలకు సిమెంటు సరఫరా

మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రభుత్వేతర కొనుగోలుదార్లు తమకు కావలసిన పిరమిడ్ బ్రాండ్ పోర్టులాండ్ సిమెంటు వాగన్‌లోడ్లకంటె తక్కువకు దిగువ నుదాహరించిన మా స్టాకిస్టులను సంప్రదించగలరు. 1-4-66 నుండి ప్రారంభించిన 3 మాసములకు చిల్లర అమ్మకం ధర ప్రతిదానికి తెరుగుగా పేర్కొనబడినది.

1. మెసర్స్:	కల్వల గంగయ్య నరసింహయ్య అండ్ కంపెనీ మహబూబ్‌నగర్ పి. ఓ.	రు. 9-61
2. ,,	కైలాస్ ట్రేడింగ్ కంపెనీ బస్‌స్టాండ్‌వద్ద మహబూబ్‌నగర్,	
3. ,,	డి. మురళీధర్ రెడ్డి మెయిన్ రోడ్, ఆత్మకూరు అమరచింత పి. ఓ.	రు. 9-70
4. ,,	,, ,, (దేవరకద్రకు)	రు. 9-61
5. ,,	కె రామలింగయ్య శివలింగయ్య మదనాపురం పి. ఓ వనపర్తి రోడ్.	
6. ,,	కొత్త సుగయ్య, సి. బాలకృష్ణయ్య మదనాపురం పి. ఓ. వనపర్తి రోడ్.	రు. 9-81
7. ,,	గుర్జా విశ్వనాథం, జడ్‌చర్ల పి. ఓ	
8. ,,	చిక్‌కాలి మల్లా లక్ష్మయ్య జడ్‌చర్ల పి. ఓ.	రు 9.61
9. ,,	ఆలూరు ముక్కన్న, గద్వాల్ పి. ఓ	రు. 9-61
10. ,,	కాలూకా అగ్రికల్చరల్ కోఆపరేటివ్ అసోసియేషన్, నాగర్ కర్నూల్ పి. ఓ.	రు. 9-94
11. ,,	సిద్దేశ్వర స్టోర్స్, వనపర్తి టౌన్ పి. ఓ.	రు 9-80
12. ,,	పిన్ను రామయ్య, 4-72 మెయిన్‌రోడ్, షాద్‌నగర్ పి. ఓ.	రు. 9-61
13 ,,	వి. మహాలింగప్ప, షాద్‌నగర్ పి. ఓ.	



ఆహార మండలాల రద్దుకు ముఖ్యమంత్రి సుముఖత

తమ్మిరనలో గ్రామీణ సహకార బ్యాంకు నూతన భవనాలకు ప్రారంభోత్సవం

గుడివాడ, ఏప్రిల్ 18

దక్షిణ భారత దేశములో ఆహార మండలాలను రద్దు చేయాలనే డిమాండును తాను క్రమముగా అంగీకరించే స్థితికి వస్తున్నవని నేదిర్కుడ ముఖ్యమంత్రి శ్రీ కె బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

ఇక్కడికి దగ్గరలో ఉన్న తమ్మిరశ గ్రామములో రైతులు, సహకారవాదు సమావేశములో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ పై అంశము చెప్పారు. వారు ఇక్కడ గ్రామీణ సహకార బ్యాంకు నూతన బ్యాంకుకు ప్రారంభోత్సవము చేశారు.

ఆంధ్ర రైతులు తమ బియ్యము సంచులపై తిష్ఠవేశారనే భావములో కొందరు ఈ ఆహార మండలాలను రద్దు చేయాలని కోరుతున్నారని ఆయన చెప్పారు. మండలాలు రద్దు అయినా తమకు లభించే బియ్యాన్ని ఆంధ్రప్రదేశ్ ఇప్పటికి లోటు ప్రాంతాలలో సంవత్సరానికి అత్యధికముగా బియ్యము సరఫరా చేస్తున్నదని ముఖ్యమంత్రి అన్నారు.

వచ్చే జూన్ నాటికి నాగార్జున సాగర్ డాం నిర్మాణము పూర్తి కాగానే సాగునీటి నీటి సరఫరా సమస్య ఉండదని వారు విశ్వాసాన్ని వ్యక్తము చేశారు.

వాల్గోప్రదాశాలములో 85 నుండి 88 లక్షల ఎకరాల భూమిని వరి ఇంకా ఇతర ధాన్యాల సాగునీటికి తేవాలని నిర్ణయించబడింది.

రాష్ట్రములో ఈసాగునీటికి గాను ఆయకట్టును అభివృద్ధి చేయవలసిన బృహత్ కార్యక్రమము చేపట్టవలసిన ఆవసరముంది. నీటి పారుదలకు కాలువలు, రైతులకు మంచి విత్తనాలను సమకూర్చవలసి ఉంది.

ఈ ప్రదేశాలకు కేంద్ర ప్రభుత్వము తగు ఆర్థిక సహాయము అందించిన పక్షములో ఆంధ్రప్రదేశ్ మొత్తము దేశానికి ఆహార ధాన్యాలను సరఫరా చేయ గలదని శ్రీ బత్తిన్నసందరెడ్డి పేర్కొంటారు.

ఆతరువాత ముఖ్యమంత్రి సహకార బ్యాంకు వజ్రోత్సవాలకు ప్రారంభోత్సవ ముచేశారు.

పంచాయతీరాజ్ మంత్రి డా॥ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య పథకాన్ని ఎగుర వేశారు. శాసనసమండలి చైర్‌మన్ శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు.

ఇటలీలో డాక్టర్లు, తపాలా సిబ్బంది సమ్మె

రోం, ఏప్రిల్ 19

ఇటలీ దేశమంతటా నిన్న డాక్టర్లు లేరు, కమ్యూనికేషన్‌లు లేవు.

160వేల మంది తంతి తపాలాశాఖ సిబ్బంది, 85వేలమంది డాక్టర్లు నిన్న ఇటలీలో సమ్మె చేశారు.

పెండ్లికన్న ముందు - పెండ్లి తరువాత



45 సం॥రముల అనుభవము గల భారతదేశములోనే గాక ఇతర దేశాలలో పేరుగాంచిన డా॥ చౌహాన్ (గవర్నమెంట్ రిజిస్టర్డు) మగవాండ్లుగాని ఆడవాండ్లుగాని గుప్తరోగము గలవారు డాక్టరుగారిని సంప్రదించి మొదటిదినమే సరికొత్త యౌవనము పొందండి. డాక్టరుగారు లక్షల రోగులను బాగుచేసినవారు.

ఒకవేళ చిన్నతనములో చెడుపనులవల్లనైన, మరియు పెద్దవయస్సులో బలహీనతవల్లనైన, మరియు ఏ విధములవల్లనైన బలహీనము కల్గినయెడల మీరు భయపడకూడదు. డాక్టరుసద్దకు వచ్చి మీ జీవితము ఎప్పటికి సుఖముగా నుంచుకోగలరు.

ముఖ్యవిషయము :- ప్రతిఒక్క బలహీనత, జ్ఞాపకశక్తిలేదా! మీరు తిన్న అన్నము శరీరానికి పట్టక బలహీనత ఉన్నయెడల, మూత్రము యొక్క పరోగమైన, పైత్రీ, దమ్ము మీకు ఏవిధమైన సంతోషము లేకుండ బాగుగా చేయబడును. నరముల బలహీనత విజిలిమిషన్ లతో చేయబడును. ఒకే రోజుబాగుగా చేయబడును. సంప్రదింపు సమయము :-

ఉ॥ గం. 9-00 నుండి 1-00 వరకు సా॥ 4-00 గం. నుండి 9-00 వరకు

మేనేజర్: కుల్దీప్ మెడికల్ హాల్

(1947 స్థాపితము)

ముకరంజాహిరోడ్, మోజంజాహిమార్కెట్ వద్ద, హైదరాబాద్-(ఏ.పి.)

కార్పొరేషన్ కార్యాలయ పన్నుల సెక్షన్‌పై ఫిర్యాదులు

దర్యాప్తు జరుపాలన్న శ్రీ గోస్వామి తీర్మానం ఓటమి

హైదరాబాద్, ఏప్రిల్ 19

కార్పొరేషన్ కార్యాలయములోని పన్నులసెక్షనుపై అధికముగా ధర్యాదులు రావటానికి గల కారణాలను దరాప్తు చేయుటకు ఒక కమిటీని వేయాలనీ, అసెంబ్లీలో ప్రవేశిత నిరంకుశ వైఖరికి నిరసన తెలుపాలనీ సంయుక్త సోషలిస్టుపార్టీ సభ్యులు శ్రీ దేవేంద్రపురి గోస్వామి కార్పొరేషన్ సమావేశములో ప్రవేశ పెట్టిన తీర్మానానికి అనుకూలముగా 12, ప్రతికూలముగా 25 ఓట్లు వచ్చాయి. ఫలితముగా తీర్మానం వీగిపోయింది.

పన్నులసెక్షనులో ఎవరయినా అవకతవకలున్నట్లు తమదృష్టికి తెస్తే వాటిని వెంటనే సరిదిద్దుటకు తాము కృషిచేస్తామని కమిషనర్ శ్రీ అజిత్ సింగ్ చెప్పారు.

తీర్మానాన్ని బలపరచినసభ్యులంతా టాక్సుసెక్షను అసమర్థత, అవినీతి, అధికారుల నిరంకుశత్వ వైఖరిని ప్రస్తావించారు.

ఇంటిపన్నులపై తమకందిన ఫిర్యాదులను విచారిస్తున్నామని కూడా కమిషనర్ చెప్పారు.

నిజాంవారు ఆస్తిపన్ను వ్యవహారాన్ని కేంద్ర దృష్టికితెచ్చామనీ దాన్ని వారు పరిశీలిస్తున్నారనికూడా శ్రీ అజిత్‌సింగ్ చెప్పారు.

ఉద్యోగులలో అవినీతి ప్రబలిందని చెప్పటంతో, అవినీతి జరిగిన సంఘటన వివరాలు తమకందజేస్తే, ఆఅధికారుల మీద వెంటనే తగుచర్య తీసుకొంటామని కమిషనర్ అన్నారు.

చర్చ అనంతరం తీర్మానాన్ని ఓటింగుకు పెట్టగా వీగిపోయింది.

....

1961 జనాభా లెక్కల ప్రాతిపదికపై పంజాబు విభజన

జరుగుటకు అకాలీల వ్యతిరేకత; ఫతేసింగ్ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19

సంత్ ఫతేసింగ్ ప్రత్యేక దూత శ్రీ అర్జున్‌సింగ్ బుధిరాజా పంత్ ప్రభృతి నాయకులను ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీకి హోంమంత్రి నందాకూ అందచేశారు. శ్రీ బుధిరాజా పంత్ గ్రూపునకు చెందిన అకాలీదళ కార్యదర్శి

ప్రధాని శ్రీ చవాన్‌కూ, మరికొందరు కేంద్ర నాయకులకు కూడా జాబులు తెచ్చినట్లు శ్రీ సింగ్ చెప్పారు.

1961 జనాభా లెక్కల ప్రాతిపదిక మీద పంజాబు విభజన జరగటానికి అకాలీలు అంగీకరించరని శ్రీ నందాకూ, శ్రీమతి గాంధీ శ్రీ బుధిరాజా చెప్పారు. ప్రస్తుతం పంజాబీ భాష మాట్లాడే ప్రజలున్న ప్రాంతాన్ని అచ్చటచ్చట తగు సరిహద్దు మార్పులతో సుబాగా ఏర్పరచాలన్నారు.

1961 జనాభా లెక్కలు కుల, మత ప్రాతిపదికమీద తయారైనవనీ, అందుచేత పంజాబు విభజనకు ఉన్న స్థితిని బట్టి ఇపుడు విభజన జరగాలని వీరు అన్నారు.

ఏప్రిల్ 28 వ తేదీన జరిగే అకాలీదళ సమావేశంలో ఈ విషయంచర్చకు వస్తుందన్నారు.

సంత్ ఫతేసింగ్ వివరణ

పంజాబీసుబా, హర్యానా ప్రాంతాల విభజనకు 1961 వ సంవత్సరపు జనాభా లెక్కలు ప్రాతిపదికగా వుండకూడదని అకాలీ నాయకులు సంత్ ఫతేసింగ్ ప్రతిజ్ఞా ప్రతినిధులతో ముచ్చటిస్తూ చెప్పారు. 1891 - 1891 సంవత్సరాల జనాభా లెక్కల ప్రాతిపదికపై విభజన జరగాలని వీరన్నారు.

1961 లో జనాభా లెక్కల సేకరణ జరుగుతున్నవాటి కోసం పంజాబీ సుబాఉద్యమ జరుగుతూ వుండటముచేత, కొందరు కుల, మతతత్వాలతో తమమాతృభాష పంజాబీ అయినా, హిందీ గా చెప్పుకొన్నారని సంత్ చెప్పారు.

పంజాబీ సుబాలో హిందీకి తగురక్షణలు కలిపించబడతాయనికూడా వీరు చెప్పారు.

అకాలీదళ్ ఇక కాంగ్రెసుతోరాజీ పడుతుందా అని ప్రశ్నించగా, ఆ సమస్యను ఇంకా పరిశీలించలేదని, ఆ విషయాన్ని కాలమే నిర్ణయిస్తుందనీ అన్నారు.

రొడీషియాతో థాయిలాండ్ వాణిజ్యం రద్దు

బాంకాక్, ఏప్రిల్ 19

రొడీషియాతో వాణిజ్యాన్ని నిషేధించాలని థాయిలాండ్ ప్రభుత్వము నిశ్చయించింది- బ్యాంకాక్ సమితి రొడీషియాపై ఆర్థిక ఆంక్షలను విధించిన దృష్ట్యా ఈ తెగతెంపులు జరుగుతున్నట్టు థాయి ఆర్థిక వ్యవహారాల మంత్రి వెల్లడించారు.

కలకత్తా బొంబాయి రేవులలో ధాన్యం దింపే సౌకర్యాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19

బొంబాయి, కలకత్తా రేవులలో ధాన్యాన్ని దింపే ఆధునిక యంత్రాలను ఒక్కొక్కదానిలో పడిపోవుట అమర్చడంద్వారా రోజుకు 2 వేల టన్నులచొప్పున ఆహార ధాన్యాలను దింపే శక్తి ఈరేవులందు పెంచబడుతుంది. స్వీడన్ ప్రభుత్వం భారత దేశానికి ఇట్టి యంత్రాలను ఇరువై కానుకగా ఇచ్చింది. ఈ యంత్రాల ఖరీదు రు 85 లక్షలుంటుంది. మే మాసాంతం వరకు ఈయంత్రాల అమర్చడం పూర్తి అవుతుంది.

....

ఆటో రిక్షాలకు టాక్సీమీటర్లు

ఉండాలని హైకోర్టు తీర్పు

హైదరాబాద్, ఏప్రిల్ 19

గుర్తూరు ఆటోరిక్షా యజమానులు ఐదుగురు పెట్టుకున్న రిట్ దరఖాస్తులకొట్టివేస్తూ ఆటోరిక్షాకు ఫిట్‌నెస్ సర్టిఫికెటు ఇచ్చేముందు వానికి టాక్సీ మీటర్ల పెట్టించాలని రీజనల్ ట్రాన్స్‌పోర్టు అథారిటీ కార్యదర్శి కోరడము సక్రమమైనదేనని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి గోపాలరావు ఎక్బోటే తీర్పు ఇచ్చారు.

రిట్ దరఖాస్తులు పెట్టుకున్న ఆటోరిక్షాల యజమానులు ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు ఇచ్చేముందు ఆటోరిక్షాలకు టాక్సీమీటర్ల పెట్టాలని నిర్బంధించగూడదని కోరారు.

చేనేత కార్మికుల వేతన పరిశీలక బృందం

హైదరాబాద్, ఏప్రిల్ 19

చేనేత కార్మికులకు కనీస వేతనాలు నిర్ణయించటానికి "వేతన నిర్ణయ సంఘాన్ని" నియమించవలసిన అవసరాన్ని పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వము నియమించిన పరిశీలక బృందం ఈనెల 26 హైదరాబాదుకు రానున్నది.

ఈసందర్భంలో హైదరాబాదు చేనేత కార్మిక సంఘం ఒక విజ్ఞాపన అందజేయడానికి కార్యవర్గం నిర్ణయము తీసుకున్నట్లు ప్రధాన కార్యదర్శి శ్రీ డి. వెంకటేశం తెలియ చేస్తున్నారు.

12వ సంయుక్త వారం

అన్నపూర్ణా వారి



దీపక్ హైదరాబాద్ అజంతా సికింద్రాబాద్

అటలు: 2-00, 5-45, 9-80

మరియు శ్రీనివాస్ - వరంగల్

పురజనుల కోర్కెపై

22-4-66 సా॥ 3-30 నుండి గొప్ప ప్రారంభం

ఇంపైన సంగీతం, నయనానందకరమైన నృత్యాలు ప్రణయసన్నివేశాలతోగల అతిమానవ గాథాచిత్రం

దర్శకుడు:

ఏరాత్ ఫిర్ న ఆయేగి

(వయోజనులకు మాత్రమే)

కా॥ పృథ్వీరాజ్, పద్మిలాటాగూర్, హైలేక్‌కుమార్, ముంతాజ్, విశ్వజీత్.

దర్శకత్వం: బిజ్ సంగీతం: ఓ పి నయ్యర్

మనోహర్ - సికింద్రాబాద్

ఆటలు: 8-30, 6-30, 9-30

నేటిరాత్రి: "షేర్ దిల్"

—జగన్ పిక్చర్స్ రిలీజ్

నేటి రాత్రి

గూఢచారిత్వపు అత్యున్నతమైన గాథా చిత్రం.

ఓ. ఎస్. ఎస్. 117 మిషన్ ఫర్ ఎ కిల్లర్

(వయోజనులకు మాత్రమే)

(కలర్ స్కోప్, ఫాక్స్‌స్కోప్)

కా॥ మైలేన్ డెమాన్‌గెట్, ఫ్రెడిక్ స్టాఫర్డు.

దర్శకత్వం: ఆంద్రే హునిబెలె

నౌరంగ్ - హైదరాబాద్

ఆటలు: 8-30, 6-30, 9-30

-విజయ రిలీజ్



కొత్త టైరా టివియస్ రబ్రేడా?

ఏమో యజమానికే తెలియాలి!

మీరంతే నిరక్షరులైన కాని తులకొట్టి పెద్దది క్రిందికి దేలుతుందొని బాలికల కొత్త ప్రయోజనం తెలుసుకోగలరు. అదనపు, క్రిందికి అని స్పష్టంగా గమనించే పైన్లు వాడకం మీకు ఇష్టమైనదైతే. టివియస్ క్రిందికి పైన్లు కొత్తవిగా గమనిస్తారు! అవి క్రిందికి మీకు కన్పిస్తాయి తెలుసు.

టివియస్ ఇండియాలో క్రిందికి చేసే సంస్థల్లో కల్లా పెద్దది.

సుందరమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ (మద్రాస్ లో)

సింగరాజ్ • కోయంబత్తూరు • మధురై • పుదుచ్చేరి • విజయవాడ • హైదరాబాద్

నేడే చూడండి

పేలాటి యుద్ధము

అమర్ టాకీస్

చిలకలగూడా

ఆటలు: 6 00 9-30

-ఉషా రిలీజ్

పురజనుల కోర్కెపై

22-4-66 శుక్రవారం సా॥ 3-00 గం॥ మ్యాట్నీతో ప్రారంభం

చందమామ వారి

దొంగల్లో దొర

నిర్మాత: డి. ఎల్. నారాయణ సంగీతం: ఎస్. రాజేశ్వరరావు

కా॥ ఎ. నాగేశ్వరరావు, జమున, గుమ్మడి, రేలంగి, కీ॥ శే॥ ఆర్. నాగేశ్వరరావు.

కమల్ - హైదరాబాద్

ఆటలు: 8-00, 6-15, 9-30

—నవయుగ

నేటి రాత్రి నేటి రాత్రి

రత్నశ్రీ ఫిలిమ్స్ వారి:

ప్రేమించి పెళ్ళి చేసుకో

దర్శకత్వం: కె. శంకర్ సంగీతం: విశ్వనాథం, రామమూర్తి

కా॥ దేవిక, శివాజీగణేశన్, నాగయ్య వగైరా.

కమల్ హైదరాబాద్ అలంకార్ సికింద్రాబాద్

ప్రతిరోజూ 3 ఆటలు: 3-00, 6-15, 9-30

—ఉషా రిలీజ్

నేడే చూడండి నేడే చూడండి

మూవీస్థాన్ వారి:

ప్రీత్ న జానే రీత్

నిర్మాత: హెచ్. కె. రవి దర్శకత్వం: యస్. బెనర్జీ సంగీతం: కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ

కా॥ మధుబాలా, బి. సరోజాదేవి, సిద్ధూ, జానీవాకర్, నజీర్ హుసేన్, ధుమల్, నదీమ్ కౌదరి, మిమాముంతాజ్ వగైరా.

అశోక్, ఆషా హైదరాబాద్ ప్యారడైజ్ సికింద్రాబాద్

రోజు 3 ఆటలు: 3-00, 6-15, 9-30

—చిత్రలోక్ రిలీజ్

లేడీ డాక్టర్లకోసం సిమ్లాలో విశ్రాంతి గృహనిర్మాణం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19

లేడీ డాక్టర్లు, నర్సులు, తదితరులు దినాలలో పెద్దగా శ్రమ లోపల విశ్రాంతి తీసుకోవడానికి వీలుకల్పించేందుకు గాను కేంద్ర ఆరోగ్య, కుటుంబ నియంత్రణ శాఖ సిమ్లాలో విశ్రాంతి గృహం ఒకటి కొత్తగా నిర్మించింది. యీ విశ్రాంతి గృహంలో ఆధునిక కాలపు సర్వసౌకర్యాలు కల్పించారు. అన్నిగదులలోనూ కావలసిన ఫర్నిచర్ ఉన్నది. వంటసామాగ్రి కూడా ఇస్తారు. వారు వెళ్ళడంతోనే వచ్చి అక్కడ విశ్రాంతి తీసుకోవచ్చును - అక్కడ ఇచ్చే గదులకు బాడ్గీ చాలా తక్కువ.

టెలిగ్రామ్ "అగ్రివర్సిటీ" టెలిఫోన్: 86826

ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ

క్యాంప్ ఆఫీసు: "దిల్ కుషా" హైదరాబాద్-4

టెండర్ నోటీస్ నెం. 12/ఎపిఎయు/యుఇ/24/65
తేది. 14-4-66

దిగువ నుదహరించిన అంశములకు యూనివర్సిటీ ఇంజినీర్ ఆంధ్రప్రదేశ్ కార్యాలయం "దిల్ కుషా" హైదరాబాద్-4 కు 16-5-1966 మధ్యాహ్నం 15-00 గం. లోపున అందునట్లుగా ప్రమాణ తయారీదారులనుండి యూనివర్సిటీ ఇంజినీర్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ "దిల్ కుషా" హైదరాబాద్-4 వారిచే సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

క్ర. సం.	పని పేరు	అంచనా మొత్తం	టెండరు దరావతు పైకం	టెండర్ డాక్యుమెంట్ల ఖరీదు
1.	2	3	4	5
1.	హైదరాబాద్ సమీపమున రాజేంద్రనగర్‌లో సైట్ స్టోర్యులలో ఐఎస్ 2302-1962 కు ఫ్లెమ్‌ప్రూఫ్ పట్టర్స్, కమర్షియల్ ప్లయ్ ఫేన్లు సరఫరా.	22,000 రు. అడుగులు	రు. 2,250/-	రు. పై. 5-10
2.	రాజేంద్రనగర్ ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ భవనములకు ఐఎస్ 1038 - 1957 ఐఎస్: 1081-1960లకు గ్లేజింగ్ తోసహా స్టీల్ కిటికీల సరఫరా చేర్పాటు.	41,000 రు. అ	6,750/-	10-20

నోటు: 1. టెండర్ డాక్యుమెంట్లు పని రోజులలో ఆఫీసు వేళలలో 25-4-66 నుండి 10-5-66 వరకు అమ్మకమునకు లభించును. టెండర్ డాక్యుమెంట్లకు దరఖాస్తులు 25-4-66 వరకు ఈ కార్యాలయానికి అందజేయవలెను.

2. టెండర్ డాక్యుమెంట్ల ఖరీదును నగదు లేక మణియార్డరుద్వారా యూనివర్సిటి ఇంజినీర్ క్యాంప్ ఆఫీసు "దిల్ కుషా" హైదరాబాద్-4కు చెల్లించవలెను. టెండర్ డాక్యుమెంట్లు పోస్టుద్వారా పంపవలసి యెడల పోస్టేజీకై టెండర్ డాక్యుమెంట్ల ఖరీదుతో అదనముగా సెట్టుకు రు. 3/- పంపవలెను,

3. డ్రాయింగులు, యూనివర్సిటి ఇంజినీర్ కార్యాలయంలో పని రోజులలోను లేక మాష్టర్ పాత్రి అండ్ కొఠారి కార్యాలయం ఆర్కిటెక్చర్ 6-1-68/1 సైఫాబాద్ హైదరాబాద్‌లోను చూడవచ్చును.

4. టెండర్ల వెంట యూనివర్సిటి ఇంజినీర్. ఆర్కిటెక్చర్ అనుమతికై సైపికల్ తదుపులు, కిటికీల నమూనాలు పంపవలెను.

5. మాగ్నిట్యూడ్ వంటి పనుల నిర్వహించగలిగినట్టి సాక్ష్యాధారముల వంపగలిగిన కంపెనీలకు మాత్రమే టెండర్లు యివ్వబడును.

6. టెండరులు ఉత్తర్వు తేదీనుండి 3 మాసములలోపు ప్రారంభించి ఉత్తర్వు తేదీనుండి 6 మాసములలోపు పూర్తి చేయవలెను.

ఆర్. ఎస్. మార్తాండం
యూనివర్సిటి ఇంజినీర్.

ఇంటింట గాంధీ
మహాత్ముని పటాలు
అవసరము వినోబా విజ్ఞప్తి

హైదరాబాదు, ఏప్రిల్ 19

తెలుగు మెదువూరునుండి వినోబాభావే ఒక విజ్ఞప్తి చేస్తూ ఇంటింట గాంధీ మహాత్ముని పటాలు వేలాడదీసినందున ప్రయోజనం శూన్యమని అందుకు బదులుగా వారి సిద్ధాంతాలు ప్రచారం అవసరమని దేశప్రజలను హెచ్చరించారు. వారు జారీచేసిన విజ్ఞప్తిని క్రింద పొందుపరుస్తున్నాం.

గాంధీజీ పటాలు ఇంటింట ప్రవేశించడము అవసరమని నేను భావించలేదు. గాంధీజీ భావాలకు వారి శరీర అవయవాలతో ప్రత్యేక సంబంధము కలదని నేనుతలపోవడములేదు. కృష్ణపరమాత్మ విషయంలో మనం అలాగే అనుకొంటున్నాం. వారి సౌందర్యము ముక్కు, కన్ను మొదలగు ప్రతి అవయవములోను ఇమిడివున్నదని భావించి వారిని మనం పూజిస్తున్నాం. ధ్యానిస్తున్నాం. మురళీకృష్ణుడంగాను కాళీయమర్దనుడగాను. ద్రౌపది మాన సంరక్షకుడుగాను, ఇంకా ఎన్నో ఎన్నో రకాలుగాను భావించుకొని భక్తులు కృష్ణపరమాత్మునిని పూజిస్తూ వున్నారు. వారి సుగుణాలన్నీ వారి అవయవాలతో మేళవించుకొని వున్నాయని భక్తులవిశ్వాసము. అందువల్లనే "విభు దీవుడు సకలమందర సన్నివేశుడు" వారి ప్రతి అవయవము సౌందర్యంతో మేళవించుకొనిఉన్నదని తలుచు గానం చేశారు. అందువల్లనే కృష్ణుని పటాలు ఎన్నెన్నో వెలిశాయి. వెలుస్తున్నాయి

గాంధీజీగారినికూడా ఆ విధంగానే చిత్రించి ఇంటింటా వేలాడదీయడము మంచిదికాదు యీ విషయం గాంధీజీ గారికి తెలిస్తే నిజముగా వారు చాలా బాధపడతారు కూడా. ఒకవ్యాయం సే జాగ్రమం అళ్ళమవానులు అర్థుకం నిమిత్తం మహాత్ముని చిత్రపటాలు ఇక్కడ ఉంచమా అని నన్ను అడిగారు. మీకు తెలివితేటలు వుంటే చిత్రపటాలు పెట్టవద్దని, వారి పుస్తకాలు పెట్టమని సేనాగ్రాం ఆశ్రమాన్ని చూడేందుకు వచ్చేవారంతా ఏదోఒక పుస్తకం కొనితీసుకొనివెళతారని, ఆ పుస్తకాలు చిన్నవిగా వుంటే మరీ మంచిదని. ఆవిధంగా వీధుల ఇండ్లకు సైతం గాంధీజీ సిద్ధాంతాలు ప్రవేశిస్తాయని చెప్పాను. అందువల్ల గాంధీజీపటాలు ఇంటింటికి చేర్చడంలో నాకు స్వారస్యమేమీ కనబడుటలేదు

అయితే బొమ్మలవల్ల ప్రయోజనం లేదాఅంటే ఉన్నదనే నాఅభిప్రాయం ఉదాహరణకు నన్ను తీసుకోండి. నేను బాగాఅలహీనుడ్డి. పాలు త్రాగినందున నాకు కొంత పుష్టి చేకూరింది. ఆ విషయంమీద నేను ఒక పుస్తకం వ్రాసేందుకు పూనుకొన్నాను. మొదట నేను ఎంత బలహీనంగా వుండేవాడినో, ఆ తర్వాత ఏ విధంగా నాకు బలం చేకూరిందో వ్యత్యాసాన్ని తెలియజేసే రెండు బొమ్మలుగాని ఆ పుస్తకంలో ప్రకటించవచ్చును. ఆ బొమ్మలు పాల

స్త్రీ, పురుష జననాలు
నియంత్రణ క్రమబద్ధం చేయవచ్చునట

మాస్కో, ఏప్రిల్ 19

కొత్త గా పుట్టే పిల్లలో స్త్రీ, పురుష నియంత్రణ క్రమబద్ధము చేయగలమా?

అవని సాధ్యమేనని సోవియట్ శాస్త్రజ్ఞులైన వి. ఘెయోర్గ్యాన్ అంటున్నారు. ప్రకృతిలోనున్న ఒక ప్రత్యేక విధానే ఈపనిని చేస్తుందని ఆయన సిద్ధాంతము. వయోజనులలో ఉండే స్త్రీ, పురుష నియంత్రణ మీద అది ఆధారపడి ఉంటుందని ఆయనవాదన.

యువజనుల మధ్యగల స్త్రీ, పురుష నియంత్రణలో ఏమార్పు జరిగినా యీవిధ పని చేయవారంభిస్తుందని దానివల్ల సానుకూలంగా స్త్రీ, పురుష సంఖ్యలో చివరకు యథాస్థితి నెలకొల్పబడుతుందని ఆయన అంటున్నారు.

ప్రపంచ వైద్యశాస్త్రము పేర్కొంటున్న స్థితి వివరణలెక్కలనుబట్టి ప్రపంచ జనాభామధ్యలో తాను ఇలా భావిస్తున్నానని ఘెయోర్గ్యాన్ అంటున్నారు. యుద్ధాలవు సంఘటనలు యువజనుల వయస్సునుబట్టి వారికి పుట్టే పిల్లలు స్త్రీల యేదీ పురుషుల యేదీ ఆధారపడి ఉంటుందనేది తమ సిద్ధాంతానికి నిదర్శనలను ఆయన పేర్కొంటున్నారు.

వివిధ కుటుంబాలలోనున్న బాలుర సంఖ్యను, బాలికల సంఖ్యను పోల్చి చూస్తే రెండూ సమంగానున్న కుటుంబాలకంటే మగపిల్లలు అధికంగానో లేక ఆడపిల్లలు అధికంగాపోవున్న కుటుంబాలసంఖ్య ఎక్కువగా కనబడుతుంది. దీనితోపాటు వైద్యశాస్త్రజ్ఞులు పోగుచేసిన స్థితి వివరణలెక్కలు మరొక విచిత్రమైన విషయాన్ని కూడ తెలియజేస్తున్నాయి. అదేమిటంటే యుద్ధాలలో ఎక్కువగామగపిల్లలు జన్మిస్తారు. ఇది యదార్థమని తెక్కలు తెలుపుతున్నాయి. ఆ విధముగా మొదటి ప్రపంచ యుద్ధాలలో యూరప్ దేశాలలో జన్మించిన శిశువులలో మగపిల్లలు 25 శాతము ఎక్కువగా వున్నారు. రెండవ ప్రపంచ యుద్ధాలలో బ్రిటన్, ఫ్రాన్స్ దేశాలలో కూడా అంతే జరిగింది.

మరొక విషయం కూడా ఏమిటంటే తల్లివయస్సు ఎంత తక్కువగా వుంటే ఆమెకు మగపిల్లలు అంత అరుదుగా పుడతారు. లేతవయస్సులో వున్న తల్లులు కనే పిల్లలలో ఆడపిల్లలకంటే మగపిల్లలు 20 శాతము ఎక్కువగా వుంటారు. వయస్సు ముదిరిన తల్లులుకనే వారిలో మగపిల్లలు ఆడపిల్లలకంటే 10 శాతం తక్కువగా వుంటారు అంతేగాక చూజులో పుట్టే వారిలో మగపిల్లలే ఎక్కువ.

ఈ పరిశీలనల ఆధారంగా ఆ సోవియట్ నిపుణుడుచెబుతున్నదేమిటంటే ప్రకృతిలోవున్న ఈ ప్రత్యేకవిధానం గురించి ఇంకా ఎక్కువ పరిశోధన జరిపితే పుట్టబోయే వారిలో స్త్రీ పురుష నియంత్రణ క్రమబద్ధం చేయగల్గుతాము.

నగరంలో నేడు

ప్రఖ్యాత రంగోలి చిత్రకారుడు శ్రీ వి.ఆర్. అటలే తమ రంగోలి చిత్రకళా ప్రదర్శనాన్ని బేటినుండిరాంకోట్ వద్ద భగిరి మండల్ హాలులో ప్రారంభిస్తున్నారు.

ఈ ప్రదర్శనము 15 రోజులపాటు వుంటుంది.

నగరంలో పుస్తకం గనుక అక్కడ బాగా ఉపయోగ పడతాయి.

గాంధీజీ చిత్రాలు ప్రదర్శించబడుతూ ఉంటాయి. అందు గాంధీజీ చిత్రపటాలు ప్రదర్శింపబడతాయి. అలాంటివాటిని నేను అంగీకరిస్తాను. వాటిని చూస్తుంటే నాకు సంతోషము కలుగుతుంది. ఆ చిత్రపటాలలో గాంధీజీ వివిధమంశా మనకు కనబడుతుంది. ఎక్కడినుండి బయలుదేరింది, ఎక్కడికి తెల్పింది ఏవిధముగా వారు సన్యాసియైనది మొదట పతకపొగా వారు పెట్టుకొన్నది తరువాత ఎంతటి మార్పు వారి జీవితములో వచ్చింది అంశా మనకు బోధపడుతుంది కనుక నేట్టిచోట్ల గాంధీజీ చిత్రపటాలు చూచి నేనునంతోషిస్తాను చిత్రపటాల గాలరీలలో అవి ఉండటం సముచితం. అంతేకాని ఇంటింట వారి పటాల్ని వేలాడదీయడం మాత్రం నాకు ఇష్టం లేదు. ఒకవిధముగా అది విగ్రహారాధనగా తయారుఅవుతుంది. అందుకు కృష్ణపరమాత్మ, రామచంద్రుని పటాలు ఉండనే ఉన్నాయి కదా అంతటితో మనం ఆగడం మంచిది. మనకు అది చాలు.

నాలోని ఇండోనీషియా మాజీ రాయబారిపై చర్య

జకార్తా, ఏప్రిల్ 19

నాలోని తమ మాజీరాయబారి జాకౌటా వ్యాపారపరమైన్నిఇండోనీషియా ప్రభుత్వం జాతీయకరంగా రద్దుచేసింది. ఈమాజీ రాయబారిపై ఇతర క్రమశిక్షణా చర్యలు తీసుకొనబడుతాయని ఇండోనీషియా విదేశాంగ మంత్రి జదంమలిక్ తెలిపారు.

భారత హాకీజట్టుకు గుర్బక్ సింగ్ సారథ్యం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19

వచ్చేమాసంలో హాంబర్గులో జరుగనున్న అంతర్జాతీయ ఉత్సవంలో పోటీ చేయడానికి, ఆ తరువాత యూరపు యూరపు తదితర దేశాలలో పర్యటించడానికి ను ఎన్నికచేసిన భారత హాకీ జట్టుకు 30 సంవత్సరాల వయస్సుగల కలకత్తాకస్టమ్స్‌కు చెందిన గుర్బక్స్ సింగ్ సారథ్యంవహిస్తాడు. గుర్బక్ కు విప్పృతంగా విదేశాలలో పర్యటించిన కీర్తి ఉంది భారతహాకీజట్టులో 18మంది సభ్యులుంటారు వీరిలో అవధ్ నరేష్, ముఖ్‌జైన్సుసింగ్, వి.పి. జోస్, వి. ఫ్రాంక్, ఇందర్ సింగ్ ఇవాము రహ్మాన్, దావూద్‌లు మొదటిసారిగా విదేశ పర్యటనకుఎన్నికచేయబడినారు.

లోంబాయి జరిగిన శ్రీ ఆర్. ఎస్. అంటిల్ శిక్షకుడుగా, శ్రీఇందర్ మోహన్ సహాయక్ మేనేజరుగా వ్యవహరిస్తారు-శ్రీఅంటిల్‌కు పావశాళము లేనివడంలో శ్రీశాలికన్ సింగ్ ఆయనస్థానంలో పనిస్తారు.

భారత హాకీజట్టు ఈవిధముగా వుంటుంది:-

గోల్: ఇ. లక్రాజ్ (సర్వీసెస్), అవధ్‌నరేష్ (రైల్వేస్; బ్యాకులు: సి. ధర్మసింగ్ (పంజాబు). గుర్బక్స్‌సింగ్ (బెంగాల్), ముఖ్‌జైన్ సింగ్ (రైల్వేస్); స్టాండ్‌బై: ప్యారాసింగ్ (సర్వీసెస్)

హాఫ్ బాకులు: మొహిందర్ లాల్ (రైల్వేస్), విజయేస్ (బెంగాల్), వి. ఫ్రాంక్(యు.పి) జగ్జిత్ సింగ్ (పంజాబు), జిల్మీర్ సింగ్ (సర్వీసెస్); స్టాండ్‌బై: గుర్మీత్ (పంజాబు).

ఫార్వర్డులు:- జోగిందర్ సింగ్ (రైల్వేస్), పీటర్ (సర్వీసెస్), హర్బీందర్‌సింగ్ (రైల్వేస్), ఇందర్ సింగ్(రైల్వేస్),దర్శన్‌సింగ్(పంజాబు) ఇహాము(రహ్మాన్ (బెంగాల్). దావూద్ (ఎం.పి) బల్బీర్ సింగ్ (పంజాబ్). స్టాండ్‌బైస్: సి. జిల్బీర్ సింగ్ (రైల్వేస్.)పూరాజిసింగ్ (యు.పి.).

19 మంది వర్ధమాన క్రికెటర్లకు శిక్షణ

హైదరాబాదు, ఏప్రిల్ 19

ఇచ్చట మే 2వ తేదీన ప్రారంభమై మూడువారాలపాటు జరుగనున్న శిక్షణతరగతిశిబిరంలో పాల్గొనడానికి గాను 19మంది వర్ధమాన క్రికెటర్లను ఎంపిక చేసినట్లు హైదరాబాదు క్రికెట్ సంఘం కార్యదర్శి శ్రీగులామ్ అహమద్ తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ క్రీడాసంచాలకుల ఆధ్వర్యములో ఈశిక్షణ శిబిరం నిర్వహించబడుతుంది. సెలక్షన్ కమిటీ రిగుర పేర్కొన్నవారిని ఎంపిక చేసింది.

జయంతిలాల్ (వివేకవర్ధని); వి.వి. ఎస్. అసిఫ్, జనిక్‌కులుర్, ఇందర్ రాజ్, మజ్లర్ అలీ మీర్జా (అల్ సెయింట్స్); మీర్జా మొహిదిన్, రషీద్ మీర్జా, చంద్రన్(లిటిల్ ఫ్లవర్) జబ్బార్, అహమద్ అఫ్ (అలియా), ఉపేందర, లతీఫ్, రమేష్ (హైదరాబాదు పబ్లిక్‌స్కూల్); కమలాకర్, చందర్‌రాజ్ (నృపతుంగ); జావిన్ హుసేన్ (బెస్లీ).

కామన్వెల్తు క్రీడోత్సవాలకు భారతజట్టు

కొత్తఢిల్లీ, ఏప్రిల్ 19

ఈ సంవత్సరం ఆగస్టులో కింగ్‌స్టన్ జమైకాలో జరుగనున్న కామన్‌వెల్తు క్రీడోత్సవాలలో పాల్గొనేనిమిత్తము అథ్లెటిక్స్, బాక్సింగ్, సైక్లింగ్, వెయిట్‌లిఫ్టింగ్, కాడ్మింటన్‌లలో పునర్నిర్ణయించిన 45 మంది అటగాళ్ళతో కూడిన బృందాన్ని పంపించ జానికి భారత ఒలంపిక్ సంఘం నిశ్చయించింది. ఒలంపిక్ సంఘం మొదట 51 మందిని బృందంలో చేర్చడానికి నిశ్చయించి అందుకు అఖిలభారత క్రీడామండలి అనుమతి కోరింది. కాని మండలి ఈ సంఖ్యను 45కు తగ్గించింది. నీమ్మింగ్ బృందం ఈఉత్సవాలలో పాల్గొనడం లేదు. ఈ ఏడాది డిసెంబరులో జాంగ్‌జాన్‌లో జరిగే ఆసియా క్రీడోత్సవాల సందర్భంలో 14 అటలలో పాల్గొనడానికి ఒలంపిక్ సంఘం నిశ్చయించింది.

ఎం.ఇ.జి.కి. కేరళ ఫుట్‌బాల్ ట్రాఫీ

తిరువేంద్రం, ఏప్రిల్ 19

తెనుగూరుకు చెందిన ఎం. ఇ. జి జట్టుకూ, పికింబాదాదుకు చెందిన ఇ. ఎం.ఇ. సెంటర్ జట్టుకూ మధ్యజరిగిన ఫుట్‌బాల్ ఫ్రెండ్లీ మ్యాచ్‌లో ఎం. ఇ. జి. జట్టు 1-0స్కోరులో విజయం పొంది ఆకర్షణీయమైన కేరళట్రాఫీని కైవసం చేసుకున్నది. మొత్తము మ్యాచ్‌లో ఒకేఒక్క ఏకగోల్‌ను బాట్ సైడ్ తెప్పుచురుగన్ ప్రారంభమైన 12 నిమిషాలకు అద్భుతముగా సాధించాడు.ఈ ఉభయ జట్లుతుదిమధ్య మొదట జరిగిన ఫ్రెండ్లీ మ్యాచ్ ఎటూ గోల్ కాకుండా డ్రాఅయింది.

అధ్యక్షుడుగా అర్జున్‌సింగు ఎన్నిక

కొత్తఢిల్లీ, ఏప్రిల్ 19

భారత స్విమ్మింగు సమాఖ్య అధ్యక్షులుగా ఎయిర్ చీఫ్ మార్షల్ అర్జున్ సింగ్ తిరిగి ఎన్నికఅయ్యారు.

ఇచ్చట జరిగిన సమాఖ్య సమావేశములో ఇంకా ఈ క్రింద పేర్కొన్న వారు కూడా ఆయా పదవులకు ఎన్నికయినారు.

ఉపాధ్యక్షులు: శ్రీ కె. ఎఫ్. గోల్వాలా (బొంబాయి), కెప్టెన్ జె. కర్వాట్టి, ఐ.ఎన్. (సర్వీసెస్),శ్రీఎల్. ఎస్. కురాపా (ఢిల్లీ), శ్రీ కె. జి. ఖోస్లా (పంజాబు). ప్రధానకార్యదర్శి శ్రీవి ఎల్. అజార్(పశ్చిమబెంగాల్) సహాయ కార్యదర్శులు: శ్రీ ఎస్.ఎం. తిలానీ (ఆంధ్రప్రదేశ్). శ్రీ ఆర్.కె. అవస్తి (ఉత్తర్‌ప్రదేశ్). కోశాధికారి: శ్రీఆర్ ఎన్.ఘోష్(పశ్చిమబెంగాల్)

జాతీయపోటీలు

జాతీయ స్విమ్మింగు ఛాంపియన్‌షిప్ పోటీలు ఈసంవత్సరం అక్టోబరు నెలలో పాటియాలా లేదా లూధియానాలో జరుగుతాయి. సీనియర్ జాతీయ పోటీలు అక్టోబరు 8,9వ తేదీలలో జరుగగా జూనియర్ జాతీయ పోటీలు అక్టోబరు 6,7వ తేదీలలో జరుగుతాయి.

ఆంధ్రప్రదేశ్ సైకిల్ పోలో సంఘం కార్యవర్గం

హైదరాబాదు ఏప్రిల్ 19

కొత్తగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ సైకిల్ పోలోసంఘం అధ్యక్షులుగా రాష్ట్ర రోడ్డురవాణా సంస్థ అధ్యక్షులు శ్రీ వి. వి. రాజు ఎన్నికయ్యారు మిగతా కార్యవర్గసభ్యులు వీరు:-

శ్రీముజీబుద్దిన్, అహమదు మొహియుద్దీన్, పి సింగ్ ఉపాధ్యక్షులు: ఎల్. వెంకటరామారెడ్డి కార్యదర్శి ఓంకార్‌ప్రసాదు, సంయుక్త కార్యదర్శి ఎ. ఎస్ రంగస్వామి,కోశాధికారి.

ఏప్రియల్ 22 శుక్రవారం ఉ॥ 11-30ఆటతో
గొప్ప ప్రారంభం
ఎ.వి.యం. ప్రొడక్షన్స్ వారి
* లాడ్లా *
దర్శకత్వం: కృష్ణన్ పంజా
సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్
తా॥ బలరాజ్‌సహని, నిరూపరాయ్, కుముద్ ముగాని,
రాయల్, ఆషా — హైదరాబాద్
నటరాజ్ — నిజాం॥
ప్రతిరోజూ 4 ఆటలు: 11-30, 3-00, 6-15, 9-30
అప్సర — వరంగల్
రమేష్ — నిజామాబాద్
చంద్రకాంత్ — రాయచూర్
—మూవీస్ విడుదల.

Edited printed and published by K. Narotham Reddy M. A. for the Golkonda publications, Ltd At Golkonda printing press Hyderabad (A.P.)

22-4-66 శుక్రవారం ఉ॥ 11-0 గం.
గొప్ప విడుదల

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ సమర్పించు
విజయమహాలక్ష్మీ పిక్చర్స్ వారి
నవరాత్రి
జ్ఞానపీఠమధుబాబు వ్యక్తిగత రమారావు
తా: ఎ. నాగేశ్వరరావు, సావిత్రి, గుమ్మడి. కేలంగి, రమణారెడ్డి,
గెస్టు ఆర్టిస్టులు: అగ్గయ్య, జమున, అయలలితా, శాంతమ, గిరిజ,
సూర్యకాంతం, గీతాంజలి, నాగయ్య.
బసంత్ — హైదరాబాద్
అలంకార్ — నిజాం॥
రామా — వరంగల్
22 శుక్రవారం నుండి 24 ఆదివారం వరకు రోజూ 4 ఆటలు:
ఉ॥ 11-00, 2-30, 6-00, 9-30
అడ్వాన్స్ బుకింగ్
ఆలాభంగం పొందకుండుటకై ముందుగానే రెండు థియేటర్లలోను పై తరగతులకు మీ మీ సీట్లు ఆటల వేళలలో రిజర్వు చేయించుకొనండి.
తదుపరి సూర్య: పిక్చర్ ప్యాలెస్-నిజామాబాద్
-నవయుగ

లీవ నంయుక్త వారం
శ్రీదేవి ప్రొడక్షన్స్:
పరమానందయ్య శిష్యులు
దర్శకత్వం: సి. పుల్లయ్య
సంగీతం: మంటపాల
తా: యస్.టి. రామారావు, పద్మశ్రీ వి. నాగయ్య, యల్. విజయలక్ష్మి, కోతకోటేశ్వరరావు.

సాగర్ — హైదరాబాద్
అంజలి — నిజాం॥
ఆటలు: 3-15, 6-00, 9-30
4 వారము వరకు కాంప్లిమెంటరీలు రద్దు.
మాయ లక్ష్మీటాకీస్-(వరంగల్)
—పూర్ణా పిక్చర్స్ వితరణ